ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 10+4 వెల : 8.00



తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివరి దశకు చేరిన రాహుల్ జోడో యాత్ర 5లో


## రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీల

# బదిలీ

### ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి అంజనీకుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీలు బదిలీ అయ్యారు. ఈ మేరకు డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిఐడిలో డిఎస్పీగా ఉన్న జె.వెంకట్‌రెడ్డి నారాయణ్‌ఖేడ్‌కు, సత్తుపల్లి ఏసీగా ఉన్న ఎన్.వెంకటేశ్ పాల్వంచ డిఎస్పీగా, బాసర డిఎస్పీగా ఉన్న వి.సురేశ్ కమారెడ్డికి బదిలీ అయ్యారు. సైబర్ క్రైమ్స్ డిఎస్పి రవికుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి, సిసిఎస్‌లో ఎసిపిగా ఉన్న వై. వెంకట్ రెడ్డి కుషాయిగూడకు బదిలీ అయ్యారు. వరంగల్ ఎసిపిగా ఉన్న అబ్దుల్ రహమాన్ కొత్తగూడెంకు, అసిఫాబాద్ డిఎస్పీ మియాపూర్ ఏసిపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్పీ పి.వెంకటగిరి మిర్యాలగూడకు, ఏసీపీ బొంతు కిషన్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. మెదక్ డిఎస్పీ కె.బాలకృష్ణారెడ్డి మెట్రో రైల్‌కు, పంజాగుట్ట ఎసీపీ పివి గనేష్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. మిర్యాలగూడ డిఎస్పీ వై.వెంకటేశ్వరరావు ఖమ్మంకు,బెల్లంపల్లి ఎసీపీ మహేశ్ పెద్దపల్లికి, రోడ్ సేఫ్టీ డిఎస్పి సామల వెంకట్‌రెడ్డి మేడ్చల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఏసీపీ టి.కృపాకర్ మమ్నూర్‌కు, భువనగిరి ఏసీపీ ఎన్. సైదిలు యాదాద్రికి, హెచ్ఎండిఏ డిఎస్పి జివి రామాగౌడ్ నార్సింగి ఏపీపీగా,¯ సైబరాబాద్ ఏసీపీగా పి.ధనలక్ష్మీ కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్పీ పుర్ణా చందర్ ఆబిడ్స్ ఏసీపీగా, సంగారెడ్డి డిఎస్పీ ప్రభాకర్ చేవెళ్ల ఏసీపీగా బదిలీ అయ్యారు. ≫2

## కడప ఎంపి అవినాష్

# సుదీర్ఘ విచారణ



### వివేకా హత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించలేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.

ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2

## మీరు పార్లమెంటు రద్దు చేస్తే

# మా అసెంబ్లీ అదేబాట



శనివారం నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### బిజెపికి మంత్రి కెటిఆర్ సవాల్

### 'విభజన' హామీల అమలులో విఫలమైన కేంద్రం

### కొత్తగా విద్యా సంస్థలను అనుమతించాలి

**నిజామాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** దమ్ముంటే పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలకు రావాలని, తాము కూడా అసెంబ్లీని రద్దు చేసి ముందస్తుకు వస్తామని రాష్ట్రమంత్రి కెటిఆర్ బిజెపికి సవాల్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేంద్రం ఇప్పటి వరకు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. శనివారం నిజామాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, కనీసం తమకు హక్కుగా రావాల్సిన నిధులనుకూడా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కొత్తగా విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పసుపు బోర్డును నిజామాబాద్‌కు ఇస్తామని హామీఇచ్చిఉన్న జ్యూట్ బోర్డును ఎత్తివేసిందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల ≫2



## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. ≫2



అటవీ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తారోకో చేస్తున్న దృశ్యం

## అటవీ శాఖ దౌర్జన్యంపై

# భగ్గుమన్న ఆదివాసీలు

### సారలమ్మ గుడిని కూల్చడంపై ఆగ్రహావేశాలు

### ఆందోళనకు దిగిన గిరిజన సంఘాలు

### ఫారెస్టు ఆఫీసు ఎదుట బైఠాయించి రాస్తారోకో

### గుడిని తిరిగి కట్టించాలని, రేంజర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదివాసీలు పూజించే సారలమ్మ గుడిని ఫారెస్టు అధికారులు కూలగొట్టడంపై ఆదివాసీలు భగ్గున మండిపడ్డారు. అటవీ శాఖ అధికారులు పాల్పడుతున్న దౌర్జన్యాలు అంతు పంతు లేకుండా పోయిందని ఆరోపించారు. తాడ్వాయిలో ఉన్నటువంటి సారలమ్మ గుడిని ధ్వంసం చేయడం స్థానిక సౌకత్ అలీ తెర వెనుక ఉండి కింది స్థాయి సిబ్బందిని ఉసిగొలిపి మా దేవతలను కించపరచడం ఏమిటి అని ప్రశ్నించారు. ఆదివాసీలంతా భారీ ఎత్తున చేరుకుని రోడ్డుపై ఆందోళనకు దిగారు. తాడ్వాయిలోని ఫారెస్టు ఎదుట బైఠాయించి రాస్తారోకో చేశారు. జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ సంఘాలు, గిరిజనసంఘాలు,విద్యార్థి సంఘాలు వివిధ పార్టీల నాయకులు వైల్డ్‌లెఫ్ రేంజర్‌ను ≫2

# కిసాన్ సాయం 8 వేలకు పెంపు!

### • ఎరువులు, ఆహార సబ్సిడీలపై దృష్టి • వ్యవసాయ రుణాలు రూ.20 లక్షల కోట్లు! • కేంద్ర 2023-24 వ్యవసాయ బడ్జెట్‌పై అన్నదాతల ఆశలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కొత్త 2023-24 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయానికి కేంద్రం ఎంత వరకూ కేటాయింపులు జరుపుతుందనేదానిపై రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. రానుంది సాధారణ ఎన్నికల సంవత్సరం కావడంతో దాని ప్రభావం కొత్త బడ్జెట్‌పై చూపనుంది. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే ఈ బడ్జెట్‌లో రైతులకు అనుకూలమైన విధానాలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధానంగా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, వ్యయసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు ఈ కొత్త బడ్జెట్‌లో తీసుకోనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. అయితే ఇదే సమయంలో ఎరువులు తదితర వాటికి ఇచ్చే సబ్సిడీలు పెంచే అకాశాలు ఉన్నా కొన్నింటికి మాత్రం కోత పడే వీలున్నట్లు కూడా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆహారం, ఎరువులకు ఇచ్చే సబ్సిడీల్లో కోత పెడతారా, పెంచుతారా అనేది ప్రశ్నార్థకమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల ధరలు తగ్గుతాయని, దీనికి తగినట్లుగా దేశీయంగా వాటి ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేస్తున్న నేపథ్యంలో వీటికి ఇచ్చే సబ్సిడీలను కొత్త బడ్జెట్‌లో తగ్గించనున్నట్లు సమాచారం. ప్రధానంగా రెండేళ్లుగా ఆహార, ఎరువుల సబ్సిడీ తగ్గుతూ వస్తోంది. 2021-22 సంవత్సరంలో సవరించిన బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ 2,86,469 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23లో అది 2,06,83 కోట్ల రూపాయలకు తగ్గింది. అలాగే ఎరువుల సబ్సిడీకి సంబంధించి 1,40,122 కోట్ల రూపాయల నుండి 1,05,222 కోట్ల రూపాయలకు తగ్గించింది. ఎరువుల సబ్సిడీని తగ్గించడానికి కారణం వ్యవసాయ రసాయన ఇన్‌పుట్‌లలో కమోడిటీ ద్రవ్యోల్బణం పెరగటం, కొతకు దారితీయటం, గత సంవత్సరం ఒకటి కంటే ఎక్కువసార్లు ఎరువుల సబ్సిడీ పెంచడమేనని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలియచేశారు. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీ 2,42,836 కోట్ల రూపాయల నుండి 2,86,469 కోట్ల రూపాయలకు పెరిగిందని, పెరిగిన ≫2

## ప్రపంచ స్టార్టప్ వ్యవస్థలో

# భారత్ కీలకం

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** భారతదేశ యువతలో అపారమైన శక్తి సామర్యాలున్నాయని అందుకే వినూత్నమైన, సృజనాత్మకమైన ఆలోచనలతో, ఉద్యోగాల కోసం వేచిచూడటం నుంచి, ఉద్యోగాలు సృష్టించే స్థితికి మన దేశ యువత ముందుకెళ్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లో ఒకటిగా ఉన్న భారతదేశం నుంచి రానున్న రోజుల్లో ఈదిశగా మరింత పురోగతి సాధించేలా కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించిందన్నారు. శనివారం నగరంలో ఒక హోటల్‌లో జి - 20 స్టార్టప్ ఎంగేజ్‌మెంట్ గ్రూపు సమావేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ సదస్సుకు భారతదేశం సరైన వేదికఅన్నారు., భారతదేశంలో 85వేల రిజిస్టర్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఏకోసిస్టం భారత్ సొంతం అన్నారు. దేశంలో 350 బిలియన్ డాలర్ల విలువ చేసే వందకుపైగా స్టార్టప్స్ ఉన్నాయని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద యూనికార్న్ వ్యవస్థగా భారతదేశం నిలిచిందన్నారు. గత కొంత కాలంగా ఈ రంగంలో సాధిస్తున్న విజయాలకు ఒక ఉదాహరణ అన్నారు. భారతదేశానికి యువ జనాభయే బలమైన ఆస్తి అన్నారు. దేశ యువత తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగపరుస్తూ, దేశ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తుందన్నారు. సరికొత్త సాంకేతికతతో, సృజనాత్మకమైన ఐడియాలతో పాటు చిత్తశుద్ధితో మన యువత చేస్తున్న కృషి కారణంగానే ఈ రోజు భారతదేశం స్టార్టప్‌ల రంగంలో ప్రపంచంలో తన కంటూ సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు.

భారతయువతను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లరంగానికి మరింత చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం వంటి పథకాలను తీసుకుని వచ్చిందన్నారు. భారతదేశంలో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా స్టార్టప్‌లకు ప్రోత్సాహకరంగా ఉందన్నారు. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వంలో కారణంగా మరిన్ని ఎఫ్‌డిఐలు వస్తున్నా ≫2






ఆదివారం శ్రీనగర్‌లో కొనసాగిన జోడోయాత్రలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ

# శ్రీనగర్ లాల్‌చౌక్‌లో జెండా ఎగరేసిన రాహుల్

### నేడు భారీ బహిరంగసభతో జోడోయాత్ర ముగింపు

**శ్రీనగర్, జనవరి 29:** భారత్‌జోడో యాత్రముగింపు సందర్భంగా చివరిదశకు చేరుకున్న రాహుల్‌గాంధీ తన జోడోయాత్రలోభాగంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ ప్రాంతంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఆదివారం తన చిట్టచివరిరోజు పాదయాత్రను కొనసాగించిన రాహుల్‌గాంధీ నగర సరిహద్దుల్లోని పాంథాచౌక్‌నుంచి బయలుదేరి శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఉదయం 10.45 గంటలకు తన తెల్లటి టిషర్ట్‌ధరించి వందలాది మంది మద్దతుదారులు మహిళలు, చిన్నారులతో సహా కదిలిన పార్టీ జోడోయాత్ర కాంగ్రెస్ జెండాలతో వీధులన్నీ కళకళలాడాయి. లాల్‌చౌక్‌ప్రాంతంలోను, సమీపపరిసరాలు కూడా బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేసి ఆప్రాంతాలన్నింటినీ పోలీసులు సీల్‌చేసారు. ముందురోజే రాహుల్‌తోపాటు ఇతర సీనియర్ నాయకులు కూడా జమ్ముకాశ్మీర్‌లో జోడోయాత్రకు భద్రతను కల్పించడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని చెపుతున్నారు. ఖ్వాజిగండ్ పట్టణప్రాంతంలో భద్రతా సిబ్బంది వైఫల్యంస్పష్టం అయిందన్నారు. జాతీయ జెండాను ఎగురవేసిన తర్వాత జోడోయాత్ర నెహ్రూపార్క్‌కు చేరుకుంటుంది. దాల్‌లేక్ ఒడ్డున ఉన్న నెహ్రూపార్క్‌తోనే 4080 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపునుప్రకటిస్తారు. సెప్టెంబరు ఏడవ తేదీనుంచి 75 జిల్లాలమీదుగా దేశవ్యాప్తంగా నడిచిన పాదయాత్ర శ్రీనగర్‌తోముగుస్తోంది. సోమవారం రాహుల్ ఎంఎరోడ్డులోనికాంగ్రెస్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం ఎస్‌కెక్రికెట్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలోప్రసంగిస్తారు. ఈసభకు 22 రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు పంపించారు. అయితే ఇప్పటివరకూ 12 మంది విపక్ష నాయకులు సదస్సుకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. టిఎంసి, సమాజ్‌వాదిపార్టీ, తెలుగుదేశం పార్టీలు ఈ సభకు హాజరుకావడంలేదు. తమిళనాడులోని కె స్టాలిన్ ఆధ్వర్యంలోని డిఎంకె శరద్‌పవార్ ఎన్‌సిపి, తేజస్వియాదవ్‌ఆర్జెడి, నితీష్‌కుమార్ జనతాదళ్‌యునైటెడ్, ఉద్ధవ్‌థాకరే శివసేన,సిపిఎం, సిపిఐ, విడుదలై చిరుత్యాగల్‌కట్చి, కేరళ కాంగ్రెస్, ఫరూక్ అబ్దులా ఆధ్వర్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ పిడిపి, శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీలు జోడోయాత్రముగింపు సభకు హాజరవుతారని పార్టీ వర్గాలు చెప్పాయి. అయితే నితీష్ కుమార్ ఈసభకు రాలేకపోతున్నందుకు విచారం వ్యక్తంచేస్తూ ప్రకటన ఇచ్చారు.

## ఏడు ప్రశ్నల మార్కులు కలిపిన రాష్ట్ర పిఆర్‌బి

>> గంటల వరకూ దేహదారుఢ్య పరీక్షల హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డు తెలిపింది, ఫిబ్రవరి 15 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షల కోసం హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, కరీంనగర్,మహబూబ్‌నగర్, నల్లగొండ, ఆదిలాబాద్ ప్రాంతాల్లోని మైదానాల్లో 10 రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు టిఎస్‌ఎల్‌పీఆర్‌బి కసరత్తు చేస్తోంది.

### మార్చి రెండో వారంలో

## ఎపి అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. తొలుత ఈ సమావేశాలను ఫిబ్రవరి నెలాఖరుకు ప్రారంభించి మూడు వారాలకుపైగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో మార్చి3.5 తేదీల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరుగనుంది. ఈ హడావిడిలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉంటుంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో సమావేశాలకు కొంత అధికారికపరమైన సహకారంలభించకపోవచ్చు. అందువలన గ్లోబల్ సమ్మిట్ తరువాతనే శాసన సభ సమావేశాలను పూర్తిస్థాయిలో చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందంటున్నారు. మార్చి రెండవ వారంలో సమావేశాలను మొద లు పెట్టి నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రభు త్వం అభిప్రాయడుతుంది. ఇందుకుఅనుగుణంగా తాజా కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగశాఖల నుంచి నివేదికలను సీఎస్ కోరినట్లు సమాచారం ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో న్యాయశాస్త్ర సూచనలకు అనుగుణంగా రూపొందించిన పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులతో సహా పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నది.

## ఆమోదించని గవర్నర్!

>> క్రితమే గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. శుక్రవారం నుంచే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారమే ఉభయ సభల్లో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత కొద్దిరోజులుగా గవర్నర్,కెసిఆర్ ప్రభుత్వానికి బహిరంగంగానే వివాదం జరుగుతోంది. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం తనను దూరంగా ఉంచుతున్నారని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆరోపిస్తుంటే... గవర్నర్‌గా పనిచేస్తూ ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా ఆమె... తమ బాధ్యతను మరిచి ప్రవర్తిస్తున్నారని ప్రభుత్వ పెద్దలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ వివాదం రాష్ట్రంలో రాబోయే కాలంలో ఏ పరిస్థితులకు దారి తీస్తాయో చూడాలి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 173649
2nd Prize Rs.7000/- 58525
3rd Prize Rs.3500/-
06267 13293 35203 49372 66050
68465 73053 87388 98430 99096
4th Prize Rs.200/-
0283 2522 3044 3346 5593 6451 7239
7531 8380 9944
5th Prize Rs.100/-
1692 3464 3579 3910 4244 4612 5212
5236 5366 8715
6th Prize Rs.50/-
0058 1141 2636 4073 5902 7035 9046
0172 1149 2655 4128 6052 7160 9071
0219 1387 2874 4145 6054 7501 9291
0334 1481 3079 4213 6135 7593 9427
0338 1521 3113 4386 6255 7630 9548
0394 1528 3115 4584 6309 7706 9638
0395 1653 3121 4657 6376 7977 9719
0550 1744 3266 4780 6463 8038 9880
0675 1801 3507 4943 6507 8359 9957
0806 1869 3510 5228 6612 8439 9995
0874 1881 3525 5303 6697 8674
0878 1925 3708 5610 6772 8685
0908 1999 3754 5648 6819 8768
1045 2263 3872 5663 6944 8896
1108 2567 3959 5762 7017 8985

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 936482
2nd Prize Rs.7000/- 37477
3rd Prize Rs.3500/-
02287 08089 18483 23057 66932
68745 68772 69111 70789 83382
4th Prize Rs.200/-
2080 2809 4668 5646 6163 6479 6588
8502 8634 9774
5th Prize Rs.100/-
2741 2955 3250 4358 5160 6735 7025
8379 8399 9308
6th Prize Rs.50/-
0058 1549 3129 4300 6493 8302 9174
0071 1570 3218 4451 6730 8323 9426
0109 1575 3348 4583 6771 8420 9434
0120 1613 3476 4710 6913 8436 9452
0161 1844 3551 4819 7115 8477 9541
0176 1858 3615 4849 7164 8520 9566
0250 1963 3754 4999 7278 8542 9604
0519 2109 3766 5187 7325 8589 9686
0616 2386 3825 5199 7601 8606 9820
0701 2446 3838 5390 7621 8693 9927
0793 2463 3957 5492 7783 8873
0907 2767 4052 5547 7802 8991
1103 2796 4140 6029 7903 9032
1121 2820 4181 6139 7941 9113
1309 3004 4206 6377 8272 9127

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 364894
2nd Prize Rs.7000/- 55083
3rd Prize Rs.3500/-
02684 13664 16602 32617 39180
60641 62667 64412 68516 71474
4th Prize Rs.200/-
0092 0152 0171 2548 3840 4850 5381
6239 7537 7881
5th Prize Rs.100/-
0204 0751 1177 2540 2739 3413 3414
5782 6594 8279
6th Prize Rs.50/-
0199 1670 3009 4803 6294 7442 8838
0272 1721 3125 4994 6483 7516 8996
0348 1785 3200 4999 6537 7668 9093
0351 1810 3647 5065 6681 7771 9150
0379 2411 3669 5236 6685 7791 9215
0394 2459 3682 5239 6716 7861 9424
0663 2547 3700 5292 6972 7962 9428
0749 2597 3724 5306 7056 8092 9455
0913 2642 3808 5340 7086 8121 9491
1034 2681 3847 5384 7174 8446 9561
1089 2688 3910 5528 7213 8636
1091 2755 3975 6070 7286 8644
1182 2863 4346 6122 7299 8700
1517 2923 4472 6170 7302 8717
1524 2939 4584 6214 7418 8721

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 863125
2nd Prize Rs.7000/- 62129
3rd Prize Rs.3500/-
00028 25812 31231 32357 37878
38275 41339 43869 55101 87263
4th Prize Rs.200/-
1186 2014 2808 3219 3222 4056 4147
5027 9039 9192
5th Prize Rs.100/-
0448 1229 2588 3491 3688 4899 5667
6784 6853 8531
6th Prize Rs.50/-
0080 1653 2871 4451 6307 7593 9081
0124 1657 2887 4597 6541 7697 9215
0176 1696 2915 4637 6542 8038 9225
0196 2054 2930 4845 6553 8114 9233
0231 2075 3248 4908 6573 8153 9299
0451 2097 3345 4978 6669 8159 9609
0568 2273 3530 4990 6728 8209 9648
0726 2334 3619 5042 6747 8220 9701
0800 2411 3895 5168 6794 8280 9724
0946 2429 3928 5322 7101 8329 9749
1176 2515 3943 5592 7195 8352
1329 2673 4058 5637 7217 8390
1415 2745 4132 5680 7330 8433
1526 2775 4320 5872 7344 8792
1564 2813 4349 6071 7436 9036

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 234267
2nd Prize Rs.7000/- 33270
3rd Prize Rs.3500/-
05482 23208 27463 43106 63215
68809 73395 73985 76504 97945
4th Prize Rs.200/-
0584 0785 4229 4857 5578 5665 6367
8523 9351 9883
5th Prize Rs.100/-
1367 1408 1930 3169 3250 4749 5133
5568 5687 6312
6th Prize Rs.50/-
0013 1856 3565 4605 5619 6799 9141
0091 1947 3571 4632 5796 6840 9147
0217 1973 3679 4707 5875 6960 9377
0235 2264 3718 4764 6037 7182 9419
0403 2363 3889 4890 6123 7347 9493
0547 2554 3896 4906 6161 7408 9557
0571 2665 3963 5049 6240 7577 9580
0659 2771 4022 5071 6408 7822 9669
1052 2824 4087 5199 6420 8089 9853
1175 3185 4234 5217 6555 8141 9890
1195 3187 4260 5297 6581 8256
1261 3246 4287 5406 6720 8470
1582 3257 4344 5497 6739 8588
1602 3272 4513 5515 6780 8848
1836 3559 4543 5541 6796 9037

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 457328
2nd Prize Rs.7000/- 14759
3rd Prize Rs.3500/-
26270 30790 30966 33346 50887
65469 68600 74404 77855 78323
4th Prize Rs.200/-
0010 0256 0924 1164 1606 1697 4770
5599 8916 9017
5th Prize Rs.100/-
0029 0505 1116 2784 5353 6618 6654
7143 8338 8781
6th Prize Rs.50/-
0200 1632 3662 4826 6602 7557 9047
0235 1633 3778 4986 6759 7625 9297
0384 1796 3813 5455 6802 7877 9363
0552 1853 3821 5458 6836 7897 9409
0565 2553 3939 5496 6837 8059 9435
0737 2591 3999 5554 6850 8139 9442
0769 2623 4117 5778 6874 8177 9619
1137 2911 4150 5784 6895 8189 9626
1187 3185 4194 5871 7154 8233 9636
1315 3193 4220 6108 7161 8442 9902
1389 3235 4338 6225 7176 8557
1481 3387 4525 6345 7193 8559
1573 3426 4581 6449 7233 8610
1615 3515 4784 6543 7311 8891
1620 3599 4812 6569 7433 8912

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 341811
2nd Prize Rs.7000/- 81010
3rd Prize Rs.3500/-
09234 16093 20297 34363 44151
64395 65231 84642 92911 95354
4th Prize Rs.200/-
0816 1131 1238 1573 1616 2854 4658
6891 6983 9025
5th Prize Rs.100/-
0728 0885 1053 2466 4499 5121 5148
5960 9222 9361
6th Prize Rs.50/-
0115 1368 3227 4889 5998 7549 8924
0265 1457 3359 4937 6064 7649 8925
0424 1459 3363 4974 6156 7704 8940
0440 1708 3737 5126 6202 7805 9013
0579 1840 3826 5138 6242 7816 9028
0592 2316 3953 5368 6415 7842 9212
0635 2365 3988 5451 6567 7866 9580
0745 2425 4035 5665 6782 8117 9871
0754 2429 4141 5698 6796 8172 9923
0887 2586 4183 5714 7064 8209 9968
0896 2653 4184 5772 7092 8217
0969 2661 4331 5847 7100 8251
1019 2699 4353 5873 7244 8352
1128 2785 4386 5884 7313 8395
1340 3120 4854 5985 7383 8753

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 983443
2nd Prize Rs.7000/- 10735
3rd Prize Rs.3500/-
05008 10532 18191 28837 39691
52284 56478 73633 80976 86016
4th Prize Rs.200/-
0009 1882 3177 3286 5095 5815 7793
9144 9699 9799
5th Prize Rs.100/-
0619 1617 3272 5602 5816 6193 7402
8238 8479 9926
6th Prize Rs.50/-
0414 1836 3069 4772 7063 8861 9399
0617 1900 3338 5035 7191 8890 9442
0792 2080 3399 5071 7200 8981 9446
0838 2211 3691 5131 7223 8987 9498
0874 2234 3718 5239 7260 9010 9552
0926 2332 3757 5615 7283 9060 9658
0988 2396 3829 5797 7390 9152 9663
1095 2425 3832 6131 7486 9182 9730
1096 2507 4131 6373 7599 9211 9744
1208 2684 4135 6420 7829 9214 9993
1357 2718 4299 6506 8040 9221
1482 2792 4324 6533 8216 9241
1524 2847 4374 6678 8509 9298
1544 2976 4588 6870 8589 9333
1832 3029 4619 6985 8637 9393

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 728722
2nd Prize Rs.7000/- 53450
3rd Prize Rs.3500/-
06197 15386 44431 45592 64117
68244 70696 73817 92914 96795
4th Prize Rs.200/-
1411 1805 4096 6394 7358 7526 7531
7658 8504 8984
5th Prize Rs.100/-
0513 0673 2033 2345 3831 5734 5812
7394 7725 9206
6th Prize Rs.50/-
0262 1283 2507 4396 5954 7711 9103
0429 1440 2520 4436 6281 7764 9228
0485 1529 2561 4639 6287 7878 9322
0796 1585 2726 4708 6539 8012 9420
0814 1631 2896 4860 6738 8053 9427
0829 1641 3176 4940 6781 8203 9497
0924 1675 3447 5057 6810 8237 9761
0938 1711 3559 5151 6933 8407 9909
0946 1717 3724 5157 7130 8500 9940
1010 1812 3886 5250 7316 8618 9960
1061 1818 3891 5260 7422 8715
1128 1993 3971 5511 7479 8851
1182 2257 3977 5568 7555 8895
1237 2378 4250 5595 7564 8937
1239 2443 4281 5640 7585 8940

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 847327
2nd Prize Rs.7000/- 63731
3rd Prize Rs.3500/-
17999 26123 31146 58290 75837
77827 82559 84720 87849 94945
4th Prize Rs.200/-
1908 2368 2937 4431 5865 6569 7681
9136 9518 9649
5th Prize Rs.100/-
0086 3567 3643 4311 7355 8130 8256
8342 8884 9262
6th Prize Rs.50/-
0034 1406 2835 5068 6167 7835 9298
0057 1528 2873 5168 6269 7880 9456
0155 1620 2965 5322 6290 7924 9480
0165 1817 3077 5383 6605 8086 9610
0190 1819 3385 5494 6645 8106 9643
0320 1880 3423 5541 6730 8233 9670
0359 1902 3472 5554 6808 8251 9693
0482 2255 3479 5596 6903 8413 9786
0835 2264 3668 5605 6913 8446 9904
1007 2332 3719 5828 7046 8605 9973
1010 2469 3727 5936 7114 8679
1011 2650 3900 5961 7297 8741
1082 2719 4246 5981 7598 8919
1243 2731 4693 6022 7718 9223
1353 2804 4993 6068 7784 9279

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 351760
2nd Prize Rs.7000/- 84221
3rd Prize Rs.3500/-
16882 27103 27935 38202 49439
51324 62475 73627 84579 95912
4th Prize Rs.200/-
4479 5293 5404 5518 5537 6630 7664
8006 8866 9768
5th Prize Rs.100/-
1117 2902 4089 4198 4853 4872 6384
8127 8286 9861
6th Prize Rs.50/-
0155 1271 3273 4629 5929 7274 8620
0157 1596 3436 4658 5953 7554 8663
0249 1608 3447 4699 6176 7563 8829
0452 1674 3537 4741 6195 7630 9078
0458 1681 3606 4796 6336 7667 9317
0527 1926 3634 4879 6350 7785 9563
0538 2111 3728 4901 6490 7847 9637
0544 2118 3849 4994 6703 7856 9745
0570 2192 3909 5084 6851 7894 9808
0710 2233 3963 5129 6878 7927 9895
0869 2253 4042 5223 6883 8144
0936 2298 4295 5479 6976 8374
0991 2415 4452 5499 6987 8477
1142 2696 4526 5735 7041 8548
1217 3078 4558 5848 7238 8602

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 237148
2nd Prize Rs.7000/- 72958
3rd Prize Rs.3500/-
15436 26243 37539 48512 59159
59459 61735 72482 83336 94367
4th Prize Rs.200/-
0770 1889 2116 2492 5440 6028 6838
7390 7652 9321
5th Prize Rs.100/-
2869 2932 4898 4916 6743 6791 8573
8619 8779 9795
6th Prize Rs.50/-
0752 2079 3024 4719 6447 7611 8930
0788 2146 3090 4944 6595 7674 9021
0907 2181 3252 4994 6633 7887 9221
0922 2211 3273 5118 6673 7904 9285
0948 2217 3483 5277 6682 7963 9597
1060 2357 3598 5550 6693 8110 9606
1174 2370 3672 5577 6862 8165 9634
1235 2478 3673 5656 6915 8332 9744
1534 2484 3795 5828 6919 8408 9822
1721 2691 3837 5920 7028 8590 9930
1760 2762 3945 5944 7122 8600
1762 2804 4277 5966 7287 8656
1844 2843 4554 6102 7497 8723
1869 2972 4601 6317 7585 8749
1875 3021 4636 6444 7605 8910

## 'ఆరోగ్యం'లో అగ్రస్థానానికి..

>> వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,440 కోట్లను కేటాయించామన్నారు. తలసరి హెల్త్ బడ్జెట్‌లో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచామన్నారు. నీతి ఆయోగ్ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానంలో నిలిచామన్నారు. 2022లో ఒకేసారి 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించామని.. దేశచరిత్రలోనే ఇదో రికార్డని అన్నారు. ఈ ఏడాది మరో 9 కాలేజీలు ప్రారంభించే పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. 2022లో అదనంగా 8 మెడికల్ కాలేజీల్లో 150 సీట్ల వారీగా కేటాయించామని.. అదనంగా 200 పీజీ సీట్లను కూడా కేటాయించామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఈ ఏడాది 8200 పడకలు అందుబాటులోకి తెచ్చేలా 2022లో పనులు ప్రారంభించామన్నారు. రూ. 1100 కోట్లతో 2000 పడకలతో వరంగల్‌లో హెల్త్ సిటీ నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్ నలుమూలల నాలుగు టిమ్స్ హాస్పిటల్స్‌కు సీఎం కేసీఆర్ శంఖుస్థాపన చేశారని మంత్రి చెప్పారు. ఈ ఏడాది కిడ్నీ రోగుల డయాలసిస్ కొత్త 61 కొత్త కేంద్రాలు మంజూరు చేశామని.. 515 మిషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఔట్‌పేషంట్ల(ఓపీ) గత ఏడాది కంటే పెరిగిందన్నారు. గత ఏడాది 4.23 కోట్ల మంది ఓపీకి రాగా.. ఈ ఏడాది 4.83 కోట్ల మంది వచ్చారని తెలిపారు. ఇన్‌పేషంట్లు గత ఏడాది 14.16 లక్షలు ఉండగా.. ఈ ఏడాది 16.97 లక్షలు ఉందన్నారు. ఇక సర్జరీల విషయంలో గత ఏడాదిలో 2.57 లక్షలు జరగగా.. ఈ ఏడాదిలో 3.04 లక్షల సర్జరీలు జరిగాయన్నారు. కేసీఆర్ కిట్స్ ఇచ్చినట్టుగానే గర్భిణీలకు ఈ ఏడాది నుంచి కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 9 జిల్లాల్లో ప్రారంభించామన్నారు. కంటి వెలుగు రెండో దశను ఈ ఏడాదిలో ప్రారంభించామన్నారు. 2022లో 926 మంది డాక్టర్ల నియామకం చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 61 శాతం డెలివరీలు జరిగాయని చెప్పారు. 5.40 లక్షల డెలివరీలు జరగగా.. వాటిలో 3.27 లక్షల డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని మంత్రి తెలిపారు. ఆసుపత్రి ప్రసవాలు ఈ ఏడాదిలో 99.99 శాతం జరిగాయన్నారు. గత ఏడాది 97 శాతం జరిగాయని గుర్తు చేశారు. సీ సెక్షన్లను తగ్గించి.. నార్మల్ డెలివరీలు పెంచిన వారికి ఇన్సెంటీవ్ ఇస్తున్నామన్నారు. కేవలం 2 నెలల్లో 44 ఆసుపత్రుల్లో 56 టిఫా మెషీన్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కొన్ని సంఘటనలను ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ఫెక్షన్ కంట్రోల్ మెకానిజం ఏర్పాటు చేశామన్నారు. డైట్ ఛార్జీలను రూ. 40 నుంచి రూ. 80కి పెంచామన్నారు. రోగి సహాయకుల కోసం కూడా 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 5 భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. పీహెచ్‌సీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యశ్రీలో గతంలో పరిమితి రూ. 2 లక్షలు ఉంటే దానిని కాస్త రూ. 5 లక్షలకు పెంచారని తెలిపారు. గత ఏడాదిలో వైద్య, ఆరోగ్య శాఖలో 12,755 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనముతి ఇవ్వగా.. వాటిలో ఇప్పటికే 5 నెలల్లో 969 పోస్టులను భర్తీ చేశామని.. మరో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అలాగే 5204 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు చెప్పారు. మూడంచెల వైద్య వ్యవస్థను 5 అంచెల వ్యవస్థకు మార్చామన్నారు. నీటి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో 3వ స్థానంలో ఉన్నామని.. డబుల్ ఇంజన్ రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ చివరిస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిడ్‌వైఫరీ వ్యవస్థకు కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ నుంచి టాప్ పర్ఫార్మింగ్ స్టేట్ అవార్డు దక్కిందన్నారు. అవార్డులు వచ్చాయని ఉప్పొంగిపోవడం లేదని.. మరింత బాధ్యతగా పనిచేస్తామని మంత్రి హారీష్ రావు తెలిపారు. 2023 కోసం పెద్ద లక్ష్యాలు పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను 2023లో అందుబాటులోకి తీసుకురావావలని.. అలాగే ఈఎన్‌టీ, సరోజినీ కంటి ఆసుపత్రులను మరిత పటిష్టం చేయనున్నట్టు మంత్రి హారీష్ రావు మీడియాకు తెలిపారు.

## ఎఎస్ఐ కాల్పుల్లో ఒడిశా మంత్రి మృతి

>> విడిచారు. ఆయన గుండెతోపాటు ఎడమ ఊపిరితిత్తిలో రక్తస్రావమైందని, దాంతో ఆయణ్ని బతికించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని వైద్యులు తెలిపారు. ఎఎస్ఐ జరిపినకాల్పుల్లో మంత్రి పక్కన ఉన్న ఓ పోలీస్ అధికారితోపాటు ఓ యువకుడికి కూడా బుల్లెట్ గాయాలైనట్లు తెలుస్తోంది. మంత్రిపై కాల్పులు జరిపిన ఎఎస్ఐ పేరు గోపాల్‌దాస్ అని అధికారులు తెలిపారు. అతడు యూనిఫాంలో ఉండి కాల్పులు జరిపాడని అధికారులు పేర్కొన్నారు. అయితే, అతడు కాల్పులు జరిపిన కారణమేమిటన్నది ఇంకా తెలియదు. ఎఎస్ఐని స్థానిక ప్రజలుపట్టుకొని పోలీసులకు అప్పగించారు.

ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై క్రైంబ్రాంచ్‌లోని సీనియర్ అధికారులతో దర్యాప్తునకు ఆదేశించారు. కిషోర్‌దాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కిషోర్‌దాస్ 2019 ఎన్నికల్లో ఝార్సుగుడ నుంచి బిజెడి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు కిషోర్‌దాస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఎన్నికలకు కొన్ని రోజులముందే ఆయన బిజెడిలో చేరారు.

## టాప్ సిఎం నవీన్

>> ముఖ్యమంత్రి మమంతా బెనర్జీ ఢిల్లీ, సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌లకు రెండుమూడుస్థానాలు లభించాయి. ఉత్తమ ముఖ్యమంత్రిగా వరుసగా నాలుగోసారి సిఎం యోగి నిలిచినట్లు బిజెపి నేత సత్యకుమార్ ట్వీట్‌చేసారు. తర్వాతస్థానాల్లో నితీష్‌కుమార్ కూడా నిలిచారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే యుపిలో మొత్తం 70స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని కూడా సర్వేలో తేలింది.



బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

## చికిత్సకు స్పందిస్తున్న తారకరత్న

### బెంగళూరు నారాయణ.. నిమ్‌హాన్స్ వైద్యుల పర్యవేక్షణలో తారకరత్న

### ఆస్పత్రికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. కల్యాణ్‌రామ్

### కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి సుధాకర్.. వైద్య నిపుణులతో భేటీ!

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త:** సినీనటుడు నందమూరి తారకరత్న బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో తీవ్ర గుండెపోటుకు గురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆదివారం ఉదయం తారకరత్న సోదరులు నటులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణీత, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా నారాయణ హృదయాలయ ఆస్పత్రికి కర్ణాటక సిఎం బొమ్మై సూచనలతో కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్‌తో సహా జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు చేరుకున్నారు. నారాయణ హృదయాలయ వైద్యులతో చర్చించారు. తారకరత్నకు నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్‌కు చెందిన వైద్య నిపుణులు చికిత్స అందిస్తున్నారు. తారకరత్నను కలసిన అనంతరం జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుడిగా అన్నను చూశానన్నారు. అన్న తారకరత్న చికిత్సకు సహకరిస్తున్నారని అయితే ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పలేమన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు. నారాయణ, ఎన్‌హెచ్ హాస్పిటల్ల వైద్యులు అన్నకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా పోరాడుతున్నారు. వైద్యంతో పాటు ఆయన ఆత్మబలం , మనోబలంతో పాటు అభిమానులు, తాతగారి ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. త్వరలోనే అన్న త్వరగా కోలుకుని ఇదివరకు లాగే అందరితో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. నటుడు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ అందరి అభిమానంతో తమ్ముడు త్వరగా కోలుకుని అందరి ముందుకు రావాలని మీరంతా దేవుడ్ని ప్రార్థించాలని కోరారు. కాగా చిన్నపేగునుంచి అధికరక్తస్రావం అవుతుండడంతో పలుశరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది. మరోపక్క మెదడుకు సంబంధించి సైతం తారకరత్నకు నిమ్‌హాన్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకు ముందు ఆదివారం ఉదయం నటుడు బాలకృష్ణ సైతం మీడియాతో మాట్లాడారు. ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా స్టంట్ వేయడం లేదని వైద్యులు చాలా జాగ్రత్తగా మానిటరింగ్ చేస్తూ చికిత్స అందిస్తున్నారన్నారు. నిన్నటితో పోల్చితే ఇవాళ్టికి తారకరత్న మెరుగయ్యాడని మీ ప్రార్థనలు ఫలించి తారకరత్న త్వరగా కోలుకుంటాడని పేర్కొన్నారు.

**తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై కర్ణాటకరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. స్వయంగా కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ ద్వారా తారకరత్నకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తున్నారు. ఆదివారం తారకరత్న సోదరులు, నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకోగా కర్ణాటక సిఎం ఆదేశాలతో కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్ వారికి స్వాగతం పలికి వారితో పాటు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి వెళ్లారు. తారకరత్న ఆరోగ్యంపైవైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యంకు కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్యంపై తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. నిమ్‌హాన్స్ నుంచి ప్రత్యేక వైద్యులను రప్పించి మంచి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**30-1-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
నవమి మ.01-50; కృత్తిక రా.01-23
వర్జ్యం మ.12-58 ల 02-37
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** సాహస నిర్ణయం అమలు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ వున్నా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**తుల:** స్థిరాస్థి కొనుగోలు చేసే సూచనలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృశ్చికం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సోదరుల మధ్య ఐక్యత లోపిస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## పంచాయతీ పరీక్ష పేపర్ లీక్

>> ఏపీలోని ప్రింటింగ్ ప్రెస్‌లకు అప్పగించారు. పేపర్ లీకైన నేపథ్యంలో, హైదరాబాద్ శివారు ఐడీఎం బొల్లారంలోని కేఎల్ ప్రింటింగ్ ప్రెస్‌లో గుజరాత్ ఏటీఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కేఎల్ ప్రింటింగ్ ప్రెస్ లోనే గుజరాత్ పంచాయతీరాజ్ పరీక్ష ప్రశ్నా పత్రాలు ముద్రించారు. సంగారెడ్డికి చెందిన జితూ నాయక్‌తో కలిసి సర్దాకర్ రోహత్(ఒడిశా) పేపర్ లీక్ చేసినట్లు గుర్తించారు. సర్దాకర్ రోహ్ ప్రింటింగ్ ప్రెస్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. లీక్ నేపథ్యంలో, గుజరాత్ పోలీసులు జితూ నాయక్, సర్దాకర్ రోహాతో పాటు మరొకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ కేసులో 16 మందిని అరెస్ట్ చేసినట్లు గుజరాత్ ఏటిఎస్ పోలీసులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో 1181 పోస్టుల భర్తీకి సెలెక్షన్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయగా... 9.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,995 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రం లీక్‌పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నిక సమయంలో ప్రశ్న పత్రాల లీక్ ప్రధాన అంశంగా తెరమీదకు వచ్చింది. దీన్ని అరికట్టేందుకు కఠిన చట్టం తీసుకొస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హామీ కూడా ఇచ్చారు, తాజాగా ఆయన స్పందిస్తూ... గుజరాత్‌లోనే అలా ఎందుకు జరుగుతుందో అని ట్విట్టర్ వేదికగా సందేహం వ్యక్తం చేశారు.

## కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!

>> పొలిటికల్ వార్ నడుస్తున్న సంగతి తెలిసిందే. పతాకస్థాయికి చేరుతున్న ఈ రాజకీయాల్లో బిజెపి పార్టీపరంగా మరింతశక్తివంతం అయ్యేందుకుగాను తెలంగాణనుంచి మరొకరికి ఛాన్స్ ఇస్తారని ప్రముఖంగా వినవస్తోంది. ఇప్పటికే కేంద్రమంత్రివర్గంలో కిషన్‌రెడ్డి కేబినెట్‌ర్యాంక్ మంత్రిగా కొనసాగుతుండగా అసెంబ్లీ ఎన్నికలతో శ్రేణులకు మరింత ఊపునిచ్చేలా రాష్ట్రానికి రెండో బెర్త్‌కూడా కేటాయించే అవకాశాలున్నాయి. ఈ మధ్యే రాజ్యసభకు ఎన్నికైన లక్ష్మణ్ ఈరేసులో ముందున్నారు. ఆదివాసీల పోడు భూముల అంశం కొద్దినెలలుగా రగులుతున్న క్రమంలో సిఎం కెసిఆర్‌ను మరింత ఇరుకున పెట్టేందుకు అదిలాబాద్‌ఎంపిని చేర్చుకునే అంశాన్ని బిజెపి హైకమాండ్ ఆరాతీస్తున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రివర్గవిస్తరణజరిగి సుదీర్ఘకాలం అయింది. ఇపుడు ఐదు రాష్ట్రాల అసెంబ్లీఎన్నికలపరంగా కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, మిజోరామ్, నాగాలాండ్, మణిపూర్‌రాష్ట్రాలకు ఎక్కువప్రాతినిధ్యం ఇస్తారా లేక ఈశాన్యప్రాంతానికి మొత్తంగా ఒకరికి ప్రాతినిద్యం కల్పిస్తారా అన్నదే తేలాల్సి ఉంది.

# సాగు నీరు పుష్కలం-తెలంగాణ సస్యశ్యామలం

- నీటిపారుదల రంగంలో సువర్ణాధ్యాయం
- దేశానికే దిక్సూచిగా రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** సాగునీటి రంగం అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికలు దేశానికే దిక్సూచిగా నిలిచినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది.. 2014లో రాష్ట్ర అవతరణ తర్వాత సాగునీటి రంగానికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం సాహసోపేతమైన అనేక చర్యలు తీసుకుంది. ప్రభుత్వం సాగునీటి పారుదలకు అగ్రస్థానం ఇవ్వటంతో గత ఎనిమిదేళ్ళ వ్యవధిలో రాష్ట్ర నీటి పారుదల రంగం అత్యున్నత స్థితికి చేరింది. తెలంగాణ సస్యశ్యామలం కావాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిరకాల వాంఛ నెరవేరటంలో ఎన్నో మైలురాళ్లున్నాయి నీటి ప్రాజెక్టుల రూపకల్పన, వాటిని నిర్దేశించిన వ్యవధిలో పూర్తి చేసేందుకు పడిన తపన అంతా ఇంతా కాదు. ఈ క్రమంలో ఎన్నో సమావేశాలు, కార్యశాలలు ముఖ్యమంత్రి ముందుండి నిర్వహించారు. సుదీర్ఘ యజ్ఞం అయిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటంలో పలు మేధోమథన సదస్సులకు రూపకల్పన చేసి శరవేగంగా నిర్మాణం పూర్తయ్యే వరకు వ్యూహాత్మక చర్యలు తీసుకొన్నారు. ఫలితంగా ప్రాజెక్టులన్నీ కూడా సరికొత్త రూపును సంతరించుకున్నాయి. అలాగే పాత ప్రాజెక్టులను విప్లవాత్మక రీతిలో ఆధునీకరించటం వలన సాగు నీటి రంగం విస్తీర్ణం పెరిగింది. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర గణాంక 2022 నివేదిక ప్రకారం సాగునీటి విస్తీర్ణం 2014 సంవత్సరంలో కేవలం 62 లక్షల 48వేల ఎకరాలకు ఉండగా, 2022 నాటికి సాగునీటి విస్తరణ 1 కోటీ 35లక్షల 60వేల ఎకరాలకు పెరిగింది. 2014 రాష్ట్రంలోని సాగునీటి అత్యవతసరాలను దృష్టి యందుంచుకొని ప్రాజెక్టుల రీడిజైనింగ్, రీ ఇంజనీరింగ్ వంటి వినూత్న ప్రణాళికతో కార్యక్షేత్రంలోకి దిగిన ప్రభుత్వం విజయవంతంగా ఎన్నో ప్రాజెక్టులను చేపట్టింది. 24 ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో రాష్ట్రంలో 69.02 లక్షల ఎకరాల ఆయకట్టు కొనసాగుతున్నది. వాటి క్రింద తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత కొత్తగా 19.48 లక్షల ఎకరాలకు నీటిపారుదల సామర్థ్యం పెంచడం జరిగింది. 27 మధ్యతరహా ప్రాజెక్టుల పరిధిలో దాదాపు 3 లక్షల 4వేల ఎకరాల ఆయకట్టుకు, చిన్న తరహా ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో మరో 5లక్షల 53వేల ఎకరాలకు, మరో 9 మధ్య తరహా, భారీ ప్రాజెక్టుల పరిధిలో 21 లక్షల 33వేల ఎకరాలకు నీటి సరఫరా పెంచడం జరిగింది. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్‌సాగర్, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, దేవాదుల తదితర ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసింది. ఫలితంగా సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. డిండి, గట్టు ఎత్తిపోతల, చనాకా-కొరాట పోరాట తదితర ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. నాగార్జునసాగర్, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ వంటి పాత ప్రాజెక్టుల కాలువలను ఆధునీకరించింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్ద సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టు. విభిన్న రీతిలో డిజైన్ చేసిన భారీ ప్రాజెక్టు ఇది.

తెలంగాణలో సాగు నీటికి ఇంత వరకు నోచుకొని భూములకు నీటిని అందించేందుకు ప్రభుత్వం నిర్మించిన బహుళ దశల ప్రాజెక్టు కాళేశ్వరం, ఈ ప్రాజెక్టులో భాగమైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ల ద్వారా ఆయా ప్రాంతాలకు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. సాధారణంగా రిజర్వాయర్ల నిర్మాణం నదీ మార్గంలో జరుగుతుంది. కానీ, దీనికి భిన్నంగా నదీ-వాగు, ఏదిలేనిచోట అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్ నిర్మాణం కావడం సాగునీటి రంగ చరిత్రలోనే ఒక అద్భుతం. అంతే కాకుండా గోదావరి నీటిని 90 మీటర్ల నుంచి 618 మీటర్లకు ఎత్తి నీటిని తరలించే బృహత్తర కార్యాచరణ అందులో ప్రధానాంశం. అసాధ్యాన్ని సుసాధ్యం చేయటంలో తనకు తానే సాటి అని తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది. గోదావరి నదిపై మూడు బ్యారేజీలు, 20 మెగా నీటి లిఫ్ట్‌లు, 21 పంపు హౌజ్‌లు, 180 రిజర్వాయర్లతో పాటు 1832 కి.మీ. పొడవునా సొరంగ మార్గాలు, పైపులైన్లు, కెనాల్స్ నిర్మించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు రైతులు చెల్లించాల్సి ఉన్న నీటితీరువా పన్ను బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రద్దు చేసింది. అంతే కాకుండా శాశ్వతంగా నీటి పన్నును రద్దు చేసి, రైతులకు ఉచితంగా సాగునీటిని అందిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణం, తెలంగాణ సాగునీటి రంగం, దేశ నీటిపారుదల చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచింది.



# గవర్నర్‌కు కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

### లేదంటే రాష్ట్రపతి ముర్మకు ఫిర్యాదు చేస్తాం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ తమిళిసైపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆయన వెంటనే గవర్నర్‌కు క్షమాపణ చెప్పాలని పలు బిసి సంఘాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గవర్నర్‌కు, బిఆర్‌ఎస్ నేతలకు భిన్నాభిప్రాయాలు ఉంటే విధానపరంగా, ప్రజా స్వామ్య యుతంగా మాట్లాడుకోవచ్చునని, అలాకాకుండా తీవ్రపదజాలంతో అత్యున్న తమైన రాజ్యాంగ పదవిని కూడా గౌరవించకుండా బిసి మహిళ అన్న చిన్నచూపుతో కౌశిక్‌రెడ్డి నోటి కొచ్చినట్లు మాట్లాడటం బాధాకం˝మన్నారు. ఇలాంటి వ్యక్తులకు పెద్దల సభలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడమే తప్ప న్నారు. అసభ్యంగా మాట్లాడి రెండు రోజులవుతున్నా తాను చేసిన వ్యాఖ్య లపై కౌశిక్‌రెడ్డి స్పందించకపోవడం, క్షమాపణ కోరకపోవడం తన నియంతృత్వ ఆధిపత్య పోకడను బయటపెట్టుకున్నాడని, ఇలాంటి వారిని మందలించి వారించాల్సిన బిఆర్‌ఎస్ పార్టీ అధిష్ఠానం కనీసం వివరణ కోరక పోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. రెండురోజుల్లో కౌశిక్‌రెడ్డి గవర్నర్‌కు, యావత్ మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని, లేకుంటే కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. యువజన సంఘం అధ్యక్షుడు శ్యాం కురుమ, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి, కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి తదితరులు ఉన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జెఎసి ప్రతినిధులు

# ఉన్నత లక్ష్యాల సాకారానికి నిరంతరం శ్రమించాలి

- విఆర్‌ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాల 27వ వార్షికోత్సవాల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



వార్షికోత్సవాల ప్రాంగణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (నిజాంపేట్), జనవరి 28, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని విఆర్‌ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాలలో 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర చుకోవాలని, వాటిని సాకారం చేసేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులను, తల్లిదండ్రులను, తోటివారిని గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరు మన సంస్కృతి, సాంప్రదాయాలను అలవ రచుకోవాల న్నారు. క్రమ శిక్షణ, సంకల్పం పట్టుదల, విశ్వాసం ఉన్న వ్యక్తులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆటక్టుకు న్నాయి. ఈ వార్షిక వేడుకల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ వేడుకలకు ఇండియన్ ఆర్మీ కల్నల్ రంజిత్ చాకో, గర్ల్స్ బెటాయలియన్ 7(టి)మాండింగ్ అధికారి, పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వల్లూరిపల్లి రాజారామ్మోన్‌రావు, కార్యనిర్వాహక ధర్మకర్తలు రాజశేఖర్, రాజ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ విజయరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విఆర్‌ఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### లేకుంటే ఫిబ్రవరి 1నుంచి మౌనదీక్ష చేస్తాం

### విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** విఆర్‌ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ రాజయ్య, ప్రధాన కార్యదర్శి దాదెమియాలు మాట్లాడుతూ గత సంవత్సరం విఆర్‌ఏ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా 80రోజుల సమ్మె నిర్వహించడం జరిగిందని .. మునుగోడు ఎన్నికల ముందు మంత్రి కెటిఆర్ తమను పిలిచి తాము పోరాడుతున్న పేస్కేల్ పెంపుదల, 50సంవత్సరాలు పైబడిన విఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హులైన విఆర్‌ఏలకు ప్రమోషన్లు సానుకూలంగా స్పందిస్తూ డిసెంబర్ 21లోపు జీవో ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన తేదీ గడిచి నెలరోజులపైనే అవుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. కావున సిఎం కెసిఆర్ ,మంత్రి కెటిఆర్‌లు స్పందించి తమ సమస్యను పరిష్కరించకపోతే ఫిబ్రవరి 1నుంచి ఇందిరాపార్క్‌లో మౌనధీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ సాయన్న, కో కన్వీనర్లు వెంకటేష్ యాదవ్, రఫీ, మాదవ నాయుడు, వెంకటేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జీర్ణావస్థలోని ఆలయాలను మరింతగా పునరుద్ధరించాలి

### ఆధ్యాత్మికను పెంపొందించుకుని సన్మార్గంలో నడవాలి : మంత్రి హరీశ్‌రావు

### కాకతీయుల కాలంనాటి ఆలయం పునరుద్ధరణ

**పర్వతగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకొని సన్మార్గంలో ప్రయాణించడం ద్వారా విలువతలో కూడిన జీవితాన్ని జీవించగలడని ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరిలో నిర్వహిస్తున్న చారిత్రా త్మక పర్వతాల శివాలయం ప్రతిష్టాపన మహోత్సవంలో



పాల్గొన్న ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గాయత్రి రవి, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమం కోసం నడుం భిగించిన కల్లెడ రామ్మోహన్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. 850 ఏళ్ల నాటి జీర్ణావస్థలో ఉన్న శివాలయాన్ని పునర్‌ప్రతిష్ట చేయడం గొప్ప విషయం జీర్ణావ్యవస్థలో ఉన్న ఒక్క దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం అంటే, 100 కొత్త దేవాలయాలకు నిర్మించినట్లు సమానం. అంత గొప్ప ప్రతిష్ట. కాకతీయుల నాటి ఈ దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం ఎంతో గొప్ప విషయం. రాష్ట్ర ప్రజలందరికీ ఆ శివుడి ఆశిస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. రామ్మోహన్‌రావు లాంటి వారు ఎంతో మంది ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో తమ సమయాన్ని వెచ్చించి మనసును బెట్టి ఇంత గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామ్మో హన్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు కోరిక మేరకు ఈ ప్రాంతం పుణ్యక్షేత్రముగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కొంత మంది పెదవులతో మాట్లాడితే, సీఎం కేసిఆర్ హృదయంతో పని చేస్తారు. ఆ శివుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి కావాలి. రాష్ట్ర ప్రజలకు, సీఎం కేసిఆర్‌కు శివుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నామన్నారు. మంత్రి ఎర్రమెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. కాకతీయుల కట్టిన శివాలయాలు జిల్లాలో చాలా ఉన్నాయి. సీఎం కేసిఆర్ పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. రామప్ప, లక్నవరం, వెయ్యి స్థంబాల గుడిని అభివృద్ధి చేశారు. ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చేయాలనీ కోరుతున్నా. ఇందుకు హరీష్‌రావు చొరవ చూపాలని కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సంధ్యా శివిర్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** రైతుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సంధ్యా శివిర్ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎస్‌బిఐ తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో బ్యాంక్ అందించే వివిధ పథకాలతో పాటు, కిసాన్ క్రెడిట్ కార్డు, స్వయం సహాయక సంఘాలకు సంబంధించి తీసుకున్న రుణాలను సత్వరమే తిరిగి చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బకాయిల సెటిల్‌మెంట్ గురించి అధికారులు వివరించారు.

హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్ ఆరెగూడెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్వరమే చెల్లించిన రైతులు, ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులను సత్కరించారు. అలాగే రుణాల మంజూరు లేఖలను పంపిణీ చేశారు. మరణించిన నామినీకి వ్యక్తిగత ప్రమాద బీమా క్లెయిమ్ సెటిల్‌మెంట్ చెక్‌ను అందచేశారు.

# ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయం కోసం డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం

### పోలీసుల తీరుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ బిజెవైఎం నాయకులు చేపట్టిన ఛలో డిజిపి కార్యాలయం ఉద్రిక్తతతకు దారి తీసింది. డిజిపి ఆఫీసులోకి వెళ్లేందుకు యత్నించిన బిజెపి నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేరారు. ఈ సందర్భంగా పోలీసులకు, బిజెవైఎం కార్యకర్తలకు మధ్యతోపులాటలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ సృహతప్పిపడిపోయారు. కాగా పోలీసులు భానుప్రకాష్‌పై లాఠీ చార్జ్ చేయడంతో తక్షణమే అతన్ని గ్లోబల్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే భానుప్రకాష్‌ను అత్యవసరవార్డు తరలించి చికిత్స అందిస్తున్నారు. భానుప్రకాష్‌తో పాటు పుల్లెల శివతో పాటు పలువురికి గాయాలయ్యాయి. కరీంనగర్ పర్యటనలో ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఈ విషయం తెలుసుకున్న వెంటనే బిజెపివైఎం నాయకులకు ఫోన్ చేసి భాను ప్రకాష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో లక్షలాది మంది అభ్యర్థులను జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఆందోళన చేస్తే అమానుషంగా వ్యవహరిస్తారా? అంటూ ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించాలని చేతకాని కెసిఆర్ ప్రశ్నించే వాళ్లను అణచివేయడానికి యత్నిస్తుందన్నారు. కెసిఆర్ సర్కారుకు పోయేకాలం దాపురించిందన్నారు. పోలీసులను ప్రోత్సహించి లాఠీలతో దాడులు చేయించి రాక్షసానందాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.
ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,492పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4028 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,90,243మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.
ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,361మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ఐదు మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 2 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# దిగ్విజయంగా కొనసాగుతున్న కంటి వెలుగు

### 12.79 లక్షల మందికి కంటిపరీక్షలు పూర్తి

### 2.94 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో నిర్విరామంగా కొనసాగుతోందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 12,79,637 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 5,88,583 మంది పురుషులు ఉండగా.. మహిళలు 6,79,892 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 2,94,224 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. 2,05,305 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు.
ఈ నెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 7,79,673 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# ఒడిశాలో మిషన్ భగీరథ కోసం సర్కారుపై ఒత్తిడి తెస్తాం

- ఆ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు



సమీకృత మార్కెట్‌లో వ్యాపారితో మాట్లాడుతున్న ఒడిశా రాష్ట్ర రైతు ప్రతినిధులు

**గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ శుద్ధమైన త్రాగునీరు సరఫరా పథకం దేశానికే గర్వకారణమని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతు సంఘం నేత దేవిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రైతు సంఘం నేత దేవిప్రసాద్ నేతృత్వంలో రైతుల బృందం గజ్వేల్ మండలంలోని కోమటిబండ మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించారు. గజ్వేల్, దుబ్బాక నియోజక వర్గాలలోని గ్రామాలు, పట్టణాలకు త్రాటునీరు సరఫరా తీరును మరియు నీటిని శుద్ధిచేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్ నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఇంజనీర్ల వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంఒ కార్యదర్శి స్మితాసబర్వాల్ రైతు నాయకులు దేవిప్రసాద్‌తో పాటు రైతులకు మిషన్ భగీరథ జ్ఞాపికను అందజేశారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో రాష్ట్రంలో అమలుచేస్తున్న మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు తదితర పథకాల గురించి రైతులకు వివరించారు.

ఒడిశా రైతు సంఘం నాయకులు దేవిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించామని, దేశంలోనే ఇంటింటికి నల్లాల ద్వారా త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని, మా రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం అమలు అయ్యేవిధంగా ఒరిస్సా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ఇవే కాకుండా ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అంత్యంత ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్‌సి జి.కృపాకర్‌రెడ్డి, సిఈ విజయ్‌కుమార్, మెగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

### సమీకృత మార్కెట్‌ను సందర్శించిన ఒడిశా రైతు ప్రతినిధుల బృందం

గజ్వేల్ పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ సమీకృత మార్కెట్‌ను గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రం రైతు ప్రతినిధుల బృందం శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒరిస్సా రైతు ప్రతినిధి కో-ఆర్డినేటర్ దేవిప్రసాద్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీతోనే నవ నిర్మాణ భారతదేశం సాధ్యమవుతుందన్నారు. వారి సారథ్యంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, చిన్న రాష్ట్రం అయినా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చూస్తేనే అర్థమవుతుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సూచన ప్రకారం వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూడడానికి వచ్చినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశం మొత్తం విస్తరిస్తే దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని, దానికి నిదర్శనం వారు చేసిన పనులే అన్నారు. అనంతరం వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను కలియతిరుగుతూ కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. వారివెంట మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, సూపర్‌వైజర్ మహిపాల్, ఒరిస్సా రైతు ప్రతినిధుల బృందం ఉన్నారు.


**hmda** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, డివిజన్-III, బుద్ధపూర్ణిమ ప్రాజెక్టుభవనం, #6-1-2/1, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్-500063.

ఇ-వేలం/ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నం. HMDA/DEV/EE/DIV-III/15/2022-23, తేదీ: 24.01.2023
హైదరాబాద్ డివిజన్ III లో దిగువ పనులకు టెండర్లు కోరుతున్నారు. క్ర.సం.1. ప్రదేశం: BPP డివిజన్ క్రింద (1) ఒక సంవత్సర నిర్వహణ కలుపుకొని BPP క్రింద పార్కుల వద్ద హ్యాండ్ హెల్డ్ టికెటింగ్ మెషీన్‌ల సరఫరా, స్థాపన మరియు నిర్వహణ. బిడ్ దాఖలు ప్లాట్‌ఫాం: www.tender.telangana.gov.in. బిడ్ దాఖలుకు చివరి తేదీ: 01.02.2023న మ.12.00గం.ల వరకు.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్- III, HMDA.
DIPR No.11921-PP/CL/Advt/1/2022-23 తేది: 28.01.2023

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
6-1-50, కార్పొరేట్ కార్యాలయం, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500063
ఇ-టెండరు సంక్షిప్త ప్రకటన
టెండరు ప్రకటన నం.07/2022-23 యొక్క CGM/Projects/SE/Civil/కార్పొరేట్ కార్యాలయం/హైదరాబాద్, తేదీ: 27.01.2023
ఈ దిగువ పనులకు సంతకందారులు ఇ-టెండర్లు కోరుతున్నారు. 1. టెండరు నిర్దిష్ట నం.07/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి, హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద వున్న TSSPDCL యొక్క కార్పొరేట్ కార్యాలయానికి హౌస్‌కీపింగ్ మరియు నిర్వహణ సర్వీసుల ఏర్పాటు. 2. టెండరు నిర్దిష్ట నం.08/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి హైదరాబాద్ ఎర్రగడ్డ, డైరెక్టర్ క్వార్టర్స్ బ్లాక్-I, CGRF రూరల్ మరియు గ్రేటర్ హైదరాబాద్, ఇన్‌డోర్ ల్యాబ్ CPTI కు హౌస్‌కీపింగ్ మరియు నిర్వహణ ఏర్పాటు. 3. టెండరు నిర్దిష్ట నం. 09/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి TSSPDCL, B-బ్లాక్, కార్పొరేట్ కార్యాలయం వద్ద AMC మరియు ఆన్‌సైట్ సపోర్ట్ ఆఫ్ డేటా కేంద్ర మౌలిక సదుపాయాలు. 4. టెండరు నిర్దిష్ట నం. 10/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి హైదరాబాద్ మింట్ కాంపౌండ్, కార్పొరేట్ కార్యాలయం వద్ద 36 నం. సెక్యూరిటీ గార్డులు (SC ల కొరకు రిజర్వ్ చేయబడినది). 5. టెండరు నిర్దిష్ట నం. 11/2022-23- సిద్దిపేట సర్కిల్, గజ్వేల్ వద్ద పార్కింగ్ నిమిత్తం గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్‌లో గజ్వేల్ డివిజన్ కార్యాలయానికి భవనం (G+1) యొక్క నిర్మాణం. తదుపరి సవివర ప్రకటన నిర్దిష్టతలు మరియు ఇతర నియమ మరియు నిబంధనలకు www.tender.telangana.gov.in దర్శించండి. ఫ్యాక్స్.నం.:23431006.
సం/-. చీఫ్ జనరల్ మేనేజర్/ప్రాజెక్టులు/TSSPDCL
DIPR.No.11910-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.01.2023

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆటలాడుతోంది.ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు.ఈమారు వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్లు,తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కెట్‌లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినపంట అమ్మబోయేసరికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికకౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీయంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగాను, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారత దేశంలో 226.65లక్షల ఎకరాలకు సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోఉన్నా,ఉత్పత్తిలో చాలాదిగువస్థాయిలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం,పాకిస్థాన్ నాల్గవ స్థానంలోఉన్నాయి.భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది.ఈ పరిస్థితుల్లోఅంతర్జాతీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

సిహెచ్ వి వి రఘుబాబు

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది.అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్‌లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశవాళి విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందు వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి.అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది.పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్‌లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ.అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా,తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్ట భూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు,మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది.అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దానికంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి.అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండో సారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్ల దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు.2021-22 వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది.ఒక బేలుకు 5.50క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

# 'గ్రేటర్' పరీక్ష!

త్రిపుర

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు,రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది.2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికీ, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ,అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు.గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది.ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీ యంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రా లలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి. త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే



కమలం

అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం.సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికీ, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది.ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి 'జన విశ్వాస్ యాత్ర'కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడే వారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు.కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి.●

# 'ఉరి'కొయ్యపై ఉద్యమకారులు!

ఇరాన్

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరి శిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామికి రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ



ఇరాన్

ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లికిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్వామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్‌మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్ఠతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్థంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామంలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే.ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది.అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు.తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మథనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994 లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని




వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సినందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి,మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం.సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననం తోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి.ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్ఠకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి.సరైన డ్రైవింగ్ లైసెన్సులతోపాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే.మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహాలో ఉన్నారు.కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు.దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఒలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమై ఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే,ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# అమెరికాలో పోలీసుల హింసకు ఓ యువకుడు మృతి

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో పోలీసుల తీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. కొన్నిరోజుల క్రితం ఓ యువకుడిపై జరిపిన హింసాత్మక దాడి ఘటన వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. పోలీసుల దౌర్జన్యం వల్ల తీవ్ర గాయాలపాలైన యువకుడు మూడు రోజుల తర్వాత మరణించాడు. పోలీసులు ఆ యువకుడి పట్ల ప్రవర్తించిన తీరుకు సంబంధించిన ఫుటేజ్‌ను అధికారులు బహిర్గతం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడి పేరు టైర్ నికోల్స్(29).. ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఫెడ్‌ఎక్స్‌లో పని చేసేవాడు. మెంఫిస్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడనే కారణంతో ఈ నెల 7న అతడిని పోలీసులు ఆపారు. తాను ఏ తప్పూ చేయలేదని యువకుడు చెబుతున్నా పోలీసులు అతడని వాహనంలో నుంచి నేలపైకి లాగారు. నికోల్స్ చేతులు విరగ్గొట్టమని ఓ పోలీస్ అధికారి ఆదేశించడం వీడియో ఫుటేజ్‌లో వినిపిస్తోంది. అతడు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఎలక్ట్రిక్ షాక్ వెపన్ వాడారు. చాలాసేపు అతడిని కొట్టారు. అతడు బాధతో విలవిల లాడుతున్నా కనికరం చూప కుండా హింసించారు. జనవరి 7న ఈ ఘటన జరగ్గా.. చికిత్స పొందుతూ నికోల్స్ 10న మృతి చెందాడు. నికోల్స్ మరణంతో ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనపై అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వీడియో ఫుటేజ్ ప్రజల్ని ఆగ్రహానికి గురి చేస్తుంద్ధి అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నల్లజాతి పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వారిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన నికోల్స్ కూడా నల్లజాతీయుడే కావడంతో జాతి వివక్ష సమస్య లేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,530

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,530కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,949మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,103కి చేరగా,79,88,601 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,605కి చేరింది.అందులో 67,56,850మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,826 చేరింది.అందులో 40,32,352మంది కోలుకున్నారు.

## బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదు?



**బిబిసిని ప్రశ్నించిన కేరళ గవర్నర్**

**తిరువనంతపురం, జనవరి 28:** ప్రధాని నరేంద్ర మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశ విదేశాల్లో పెను దుమారమే రేపింది. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌ని ఆదేశం చింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఈ డాక్యుమెంటరీని ప్రతిపక్షాలు, వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రదర్శి స్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల గొడవలు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదని బిబిసిని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాగా రాణిస్తోందని, దీంతో విదేశీ డాక్యుమెంటరీ నిర్మాతలునిరాశకు గురయ్యారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థ తీర్పుల కన్నా ఆ డాక్యుమెంటరీని నమ్ముతున్న వారిని చూసి తాను చింతిస్తున్నానని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆరిఫ్‌ఖాన్ ఇది భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టిన సమయం. ఈ డాక్యుమెంటరీని తీసుకురావడానికి ఈ నిర్దిష్ట సమయాన్నే ఎందుకు ఎంచుకున్నారు? ప్రత్యేకించి భారతదేశం తన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేదని, దేశం ముక్కలవుతుందని స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అంచనావేసిన వారి నుంచి వచ్చిన డాక్యుమెంటరీ ఇది అని అన్నారు.

# బ్రిటన్‌ప్రధానికి సొంతపార్టీనుంచే అసమ్మతి



**లండన్, జనవరి 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్ సొంతపార్టీ సభ్యులనుంచే మరోసారి తిరుగుబాటును ఎదుర్కొంటున్నారు. పోర్నోగ్రఫీ వెబ్‌సైట్‌లను పిల్లలు యాక్సెస్ చేయకుండా నిరోధించే చట్టాన్ని మరింత కఠిన తరంచేయడానికి ప్రయత్నిస్తోంది. దీనితో అశ్లీల విడియోలు పొందేందుకు స్పష్టమైన వయసును నిర్ధారించాల్సి ఉంది. ఆన్‌లైన్‌భద్రతా బిల్లు సవరణల ప్రకారం చట్టంగా మారిన ఆరు నెలల్లోపు అన్ని పోర్న్ వెబ్‌సైట్‌లు వయసు ధృవీకరణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలుచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైతే టెక్‌సంస్థల యాజమాన్యాలు జైలుశిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభంలో టోరీ ఎంపిల తిరుగుబాటు అనంతరం చట్టసభల నుంచి వచ్చిన డిమాండ్లను ప్రధాని సునాక్ ఆమోదించారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగునంగా చట్టాలు సాధారణం కావాలని ప్రభుత్వం వాదిస్తుండగా పోర్నోగ్రఫీ చిన్నారులకు హానికరమని తక్షణ చట్టం అవసరమని కన్సర్వేటివ్‌సభ్యులు వాదిస్తున్నారు. ఇంటర్నెట్‌ను పిల్లలు వినియోగిస్తున్న సమయంలో ఈవెబ్‌సైట్‌ల బారిన పడకుండా వారిని‌నిరోధించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ సేఫ్టీ బిల్లును ఎగువసభ ఆమో దించింది. కొత్తసవరణలు ఫిబ్రవరిలో చర్చకువచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌జూదంకోసం విని యోగించిన కఠినమైన వయసు ధృవీకరణ పద్దతులను ఉపయో గించడం ద్వారా 18 ఏళ్లపైబడి ఉన్నారని నిరూపించాలని డిమాండ్ చేసారు. ఐడికార్డు లేదా క్రెడిట్‌కార్డు వివరాలను ఉపయోగించడం అయితే పెద్దలకు మాత్రమే సైట్‌లకోసం టెక్‌సంస్థలు వయసు తనిఖీలనుప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం ఇదేమీ తొలిసారికాదు. 2017 డిజిటల్‌ఎకానమి చట్టం వయసుధృవీకరణ నిబంధనలను కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆమోదించలేదు. తప్పనిసరిగా వయసుధృవీకరణకు స్పష్టమైన టైమ్‌టేబుల్ నిబద్ధత అవసరం అనిసవరణలను పర్యవేక్షిస్తున్న కన్సర్వేటివ్ పీర్‌జేమ్స్ బెథెల్ వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల్లో చాలా లొసుగులున్నాయి. వాటి అమలు టైమ్‌టేబుల్‌కూడా సరిగాలేదన్నారు. వెబ్‌కామ్‌లేదా ఫోన్‌కెమేరాతో వారి ముఖాన్ని విశ్లేషించి వయసును అంచనావేసే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంతో సహా ధృవీకరణకు సంబంధించిన ఇతర విదానాలకు ఎలాంటి గుర్తింపుపత్రాలు అవసరంలేదని యోతి రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించినవారు ఈ విదానాన్ని ఇప్పటికే వినియోగిస్తున్నట్లు తేలింది. భారత సంతతికిచెందిన రిషి సునాక్ గత ఏడాది అక్టోబరులోబ్రిటన్‌ప్రధానిగా ఎంపికయి చరిత్రసృష్టించారు. అంతకుముందుప్రధానిగా ఎంపికయని లిజ్‌ట్రస్ నెలరోజులకే రాజీనామాచేసారు.

## సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చు - అంచనా వేసిన భారత్

**న్యూఢిల్లీ, జనవరి 28:** వాస్తవాధీన రేఖ వెంబడి చైనా కొన్నేళ్లుగా ఆక్రమణలకు పాల్పడుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఇటీవల డిజిపిల సదస్సులో సమర్పించిన ఓ నివేదికలో ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతంలో చైనా తన సైనిక స్థావరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారత్, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చని భారత్ అంచనా వేస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ నివేదికను విశ్లేషిస్తూ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనాన్ని వెలువరించింది. కొన్నేళ్లుగా భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రతా దళాల నుంచి నిఘా సంస్థలు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాంతంలో తమ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా చైనా సైన్యం మౌలిక సదుపాయాలను ముమ్మరంగా చేపడుతోంది. కొన్నేళ్లుగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతలను విశ్లేషిస్తే 2013,14 తర్వాత ప్రతి రెండు, మూడేళ్లకు వీటి తీవ్రత మరింత పెరిగింది. ఇలా ఇరు దేశాల సైనిక శక్తుల మధ్య ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి అని తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలోనే తూర్పు లద్దాఖ్‌లో చాలా గస్తీ పాయింట్లను భారత్ కోల్పోయిందని తెలిపింది. తూరు లద్దాఖ్‌లో 2020లో జరిగిన ఘర్షణల్లో 24 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇరు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే సైనికాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరగడంతో అవి కొలిక్కి వస్తున్నట్లే కనిపించాయి. కానీ ఇదే సమయంలో రెండు వర్గాల మధ్య మరోసారి ఘర్షణ చోటుచేసుకోవడంతోపాటు భారత భూభాగాన్ని చైనా ఆక్రమిస్తోందని తెలియడంతో అవి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.



## సామాజిక మాధ్యమాలపై ఫిర్యాదుల పరిశీలనకు మూడు ప్రత్యేక కమిటీలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** సామాజిక మాధ్యమాలు, ఇతర ఇంటర్నెట్ ఆధారిత వేదికల్లోని సమాచారం, ఇతర అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు గ్రివాన్సెస్ అప్పిలేట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి కమిటీలో ఒక చైర్‌పర్సన్, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఇద్దరు పూర్తికాల సభ్యులు, పరిశ్రమకు సంబంధించిన విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉంటారని, వీరి పదవీకాలం మూడేళ్లని పేర్కొంది. ఫిర్యాదులపై తొలుత ఆయా సామాజిక మాధ్యమాలు చేపట్టిన చర్యలపై వినియోగదారులు సంతృప్తి చెందకపోతే ఈ కమిటీలను సంప్రదించవచ్చు. నోటిఫికేషన్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం తొలి కమిటీ అధ్యక్షుడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలోని భారత సైబర్ నేరాల నిరోధక సమన్వయ కేంద్రం సిఇఒ. సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి అశుతోష్ శుక్లా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సునీల్ సోని. రెండో కమిటీ అధ్యక్షుడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పాలసీ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంఛార్జి జాయింట్ సెక్రటరీ. సభ్యులు ఇండియన్ నేవీ రిటైర్డ్ కమొడోర్ సునీల్‌కుమార్ గుప్త, ఎల్ అండ్ టి ఇన్ఫోటెక్ మాజీ ఉపాధ్యక్షుడు కవీంద్రశర్మ. మూడో కమిటీ అధ్యక్షుడు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వశాఖలో సీనియర్ సైంటిస్ట్ కవితా భాటియా. సభ్యులు భారతీయ రైల్వే మాజీ ట్రాఫిక్ సర్వీస్ అధికారి సంజయ్ గోయెల్, ఐడిబిఐ ఇంటెక్ మాజీ ఎండి, సిఇఒ క్రిష్ణగిరి రఘోత్తమరావు.

## భారీగా పతనమైన పాక్ రూపాయి విలువ

## ఒక్కరోజే రూ.34 క్షీణత



**కరాచీ, జనవరి 28:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. ఆ దేశ రూపాయి విలువ భారీగా పతనమైంది. తాజాగా డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ రూ.262.60గా నమోదైంది. 1999 తర్వాత మొదటిసారి ఒక్కరోజే రూ.34 క్షీణించింది. మార్కెట్ ప్రారంభంలో రూ.265కు పడిపోయిన రూపాయి విలువ..ఒక దశలో రూ.266కు దిగిపోయి చివరకు రూ.262.60 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సూచనతో ద్రవ్య మారకపు రేటుపై నిబంధనలను తాజాగా పాకిస్థాన్ సడలించింది. ఆ తర్వాత రూపాయి విలువ భారీగా పతనం కావడం గమనార్హం. రూపాయి విలువ పతనం కావడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరుగుతాయన్నది తెలిసిందే. ఇప్పటికే ఇంధనం, ఆహారం ధరలు పెరగడంతో సతమతమవుతున్న పాక్ ప్రజలు మరింత ఇబ్బందులపాలు కానున్నారు. ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నిధులు విడుదల చేస్తుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి శ్రీలంకకన్నా దిగజారిన దుస్థితి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పాక్..అంతర్జాతీయ సాయం కోసం ఎదురు చూస్తోంది.

# చివరి దశకు చేరుకున్న రాహుల్ జోడోయాత్ర



## అవంతి పోరా నుంచి భారీగా సాగిన పాదయాత్ర

**రేపు శ్రీనగర్‌లో భారీ బహిరంగసభ**

**శ్రీనగర్, జనవరి 28:** భద్రతాలోపాలకారణంగా నిలిపివేసిన జోడోయాత్రను రాహుల్‌గాంధీ జమ్ము లో మళ్లీ పునరుద్ధరించారు. జమ్ము ప్రాంతంలోని అవంతిపోరానుంచి ప్రారంభించారు. దక్షిణకాశ్మీర్ లోని ఖ్వాజిగండ్‌ప్రాంతంలో భద్రతా లోపాల కారణంగానే తనను యాత్రను నిలిపి వేయాలని ఒత్తిడిచేసారని రాహుల్ ఈసందర్భంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా భద్రతా లోపాలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈమేరకు హోంమంత్రి అమిత్‌షా కు సైతం లేఖరాని వెంటనే జోక్యంచేసుకోవాలని కోరారు. రానున్న రెండురోజుల్లో భారీ ఎత్తున జనం వచ్చే అవకాశం ఉందని అందువల్ల తమ నాయకుడికి భద్రతను పెంచాలని కోరారు. 30వ తేదీ శ్రీనగర్‌లో తుదివిడత కార్యక్రమం జరుగుతుందని, అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరికొందరు కీలక రాజకీయ పార్టీల నుంచి ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతను పెంచాలని ఖర్గే తన లేఖలో పేర్కొ న్నారు. అవంతిపోర, పుల్వామా ప్రాంతా ల్లోని గులామ్ అహ్మద్ మీర్ మాట్లాడుతూ భద్రతా లోపాలవల్లనే యాత్ర రద్దయిందని, వేలాదిగా ప్రజలు జోడోయాత్రలో చేరేందుకు ముందుకు వచ్చారని, తొమ్మిది కిలోమీటర్ల పొడవున ఉన్న టన్నెల్‌లో భద్రత లేమి కనిపించిందని ఆరోపించారు. జోడోయాత్ర ముగింపుసభకు అన్ని కీలక రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధ్యక్షులకు లేఖలు రాసారు. వీరిలో కొందరు వస్తున్నట్లు చెప్పారు. మరికొందరురాలేమని కూడా చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికే తాను రాలేకపోతున్నట్లు స్పష్టంచేసారు. సుదీర్ఘ పాదయాత్రనునిర్వహించిన రాహుల్ గాంధీని పార్టీశ్రేణులు అభినందిస్తున్నాయి. 3500 కిలోమీటర్లమేర 145 రోజులపాటుజరిగిన ఈయాత్ర దేశవ్యాప్తంగా పార్టీశ్రేణులను ఆకర్షించింది.

## 69.66 కోట్ల ఆస్తులు జప్తుచేసిన ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు 69.66 కోట్ల ఆస్తులను జప్తుచేసారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో నమోదయిన కేసులకు సంబంధించి మనీలాండరింగ్ నిరోధక చట్టం దర్యాప్తులోభాగంగా ఈ జప్తునిర్వహించినట్లు ఇడి ప్రకటన విడుదలచేసింది. టిడిఎస్, రీఫండ్ 263 కోట్లరూపాయలు అక్రమ పద్దతుల్లో పొందినట్లు రుజువుకావడంతో ఈజప్తుజరిగింది. ఆదాయపు పన్నులోని ఒక సీనియర్ టాక్స్ అసిస్టెంట్ మరికొందరి ప్రమేయంతోనే ఈ కుంభకోణం జరిగింది. జప్తుచేసిన ఆస్తుల్లో భూమి, ఫ్లాట్లు, లగ్జరీ కార్లు ఉన్నాయి. భూషన్ ఆనంత్‌పాటిల్ రాజేష్ శెట్టి, సారికా శెట్టి, కృతి వర్మ ఇతరులు ఉన్నారు. ఏజెన్సీ ఇప్పటివరకూ స్తంభన ఉత్తర్వులు జారీచేసిందని ప్రకటించింది. అలాగే 33 బ్యాంకు ఖాతాలు కూడా స్తంభింపచేసింది. మొత్తం 96.23 కోట్లరూపాయల ఎస్తంభింప చేసింది. అలాగే 2.85 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకుంది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈకేసునమోదుచేసారు. సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ తనాజి మండల్ అధికారి ఆర్ఎస్ఎ ధృవీకరణ టోకెన్లు సాధించి సూపర్‌వైజర్‌స్థాయి అధికారులు లాగిన్‌క్రెడెన్షియల్స్ పొంది అక్రమాలకు పాల్పడ్డారు. బోగస్ టిడిఎస్ రీఫండ్లను చేసినట్లు తేలింది. వివిధ బ్యాంకు ఎకౌంట్లకు జమచేసారు. పాటిల్‌కు చెందిన ఎస్‌బి ఎంటర్‌ప్రైజెస్‌కు జమచేసినట్లు తేలింది. సిబిఐ ఇప్పటికే ఈ ఇన్‌స్పెక్టర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసింది.

## కేంద్రమంత్రి రిజిజుకు జస్టిస్ నారిమన్ కౌంటర్!

## కోలీజియం వ్యాఖ్యలను తప్పపట్టిన న్యాయమూర్తి



**ముంబయి, జనవరి 28:** న్యాయకోవిదుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రోహింగ్టన్ ఫాలీ నారిమన్ చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థలో విస్తృత చర్చకు దారితీసాయి. కొల్లిజియం వ్యవస్థకు వ్యతిరేకంగా కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. న్యాయమూర్తుల నియామకప్రక్రియ ఆలశ్యమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినట్లేనన్నారు. కొలిజియం వ్యవస్థ పరంగా కేంద్రం వర్సెస్ న్యాయవ్యవస్థమధ్య వైరుధ్యం కొనసాగుతోందని, న్యాయవ్యవస్థ అసలు పారదర్శకంగా లేదని, న్యాయమూర్తుల నియామక ప్రక్రియకూడా పాతపద్ధతిలోనే కొనసాగాలంటూ వ్యాఖ్యలుచేసారు. అయితే ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. కోర్టు ఇచ్చే తీర్పులు తప్పో ఒప్పో ఏమైనాసరే వాటిని అంగీకరించాల్సి ఉంటుందని, మీవిధులకు మీరు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ఉందని న్యాయశాఖమంత్రిని ఉద్దేవించి వ్యాఖ్యలుచేసారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత అవసరం అని విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఒకపౌరుడిగా మీరు విమర్శించవచ్చని,అయితే మీరు ఒక యంత్రాంగం. కోర్టులు ఎలాంటి తీర్పులు ఇచ్చినా కట్టుబడాల్సిందే. అంగీకరించాల్సిందేనని అన్నారు. స్వతంత్రంగా ఏమాత్రం బెదరక తీర్పులిచ్చే న్యాయమూర్తులుదేశానికి అవసరమని వాళ్లే లేకపోతే న్యాయవ్యవస్థ కుప్పకూలిపోతుందని దేశం కొత్త చీకటియుగంలోకి వెళిపోతుందని నారీమన్ అన్నారు. కొలిజియం ప్రతిపాదనలను నిర్వీర్యం చేసే ఆలోచన ఎంతమాత్రం మంచిదికాదన్నారు. కొల్లిజియం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వ స్పందన 30 రోజుల గడువు ఉండాలని, స్పందన లేకుంటే సిఫారసులు వాటంతట అవే ఆమోదించే చట్టం రావాలని సుప్రీంకోర్టుకు సూచించారు. కొల్లిజియం స్వతంత్రంగా లేకపోతే దాని నిర్ణయాలు ఒకరిద్దరికే అనుకూలంగా వస్తాయన్నారు. కొల్లిజియం వ్యవస్థనుపటిష్టంచేసేందుకు చర్యలు తీసుకోకుండా దాన్ని తొలగించాలనిచూడకూడదని చెప్పారు.

## రష్యా దాడిలో 10మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**కీవ్, జనవరి 28:** రష్యా జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో తమ దేశానికి చెందిన 10మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. మరో 20 మంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరణించినవారిలో ఖేర్సన్‌కు చెందిన ఇద్దరు, డోనెట్స్క్‌కు చెందిన ఇద్దరున్నారని తెలిపింది. శుక్రవారం ఈ ఘటన జరగ్గా..గురువారం రష్యా జరిపిన దాడిలో 11మంది ఉక్రెయిన్‌వాసులు మరణించారు.

తమ దేశానికి అత్యాధునిక యుద్ధ ట్యాంకులను సరఫరా చేస్తామని అమెరికా, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో రష్యా దాడులను ఉధృతం చేసిందని ఉక్రెయిన్ పేర్కొంది. మరోవైపు తమ దేశంలో కలిపేసుకున్నామని చెబుతున్న డోనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్‌లను మాస్కో టైమ్ జోన్‌లోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఇప్పటివరకూ అవి కీవ్ టైమ్‌జోన్‌లో ఉండేవి.



# కూలిన 3 యుద్ధ విమానాలు

## మధ్యప్రదేశ్‌లో సుఖోయ్..మిరాజ్ ఢీ - ఓ పైలట్ మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు - రాజస్థాన్‌లో కూలిన మరో యుద్ధ విమానం

**మొరెనా,భరత్‌పూర్, జనవరి 28:** భారత్ వాయుసేనకు శనివారం భారీ నష్టం జరిగింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మూడు యుద్ధ విమానాలు అగ్నికి ఆహుతయ్యాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు కూలిపోయాయి. యుద్ధ విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అటు రాజస్థాన్‌లోనూ ఓ యుద్ధ విమానం కూలింది. మధ్యప్రదేశ్ ఘటనలో మొత్తం ముగ్గురు పైలట్లు ప్రమాదంలో చిక్కుకోగా, వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్..30, మిరాజ్..2000 విమనాలు కాసేటికే ఒకదానికొకటి ఢీకొని కుప్పకూలాయి. మొరెనా ప్రాంతంలో శకలాలు పడినట్లు సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సుఖోయ్‌లో ఇద్దరు, మిరాజ్‌లో ఒక పైలట్ ఉన్నట్లు వాయుసేన అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు పైలట్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై భారత వాయుసేన దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనపై వాయుసేన చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి..రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నివేదించారు. పైలట్ల పరిస్థితిపై రాజ్‌నాథ్ ఆరా తీశారు. ఇటు రాజస్థాన్ భరత్‌పూర్‌లో ఓ విమానం నేలకూలింది. తొలుత అది ఛార్టర్డ్ విమానం అనుకున్నారు. తర్వాత అది కూడా వాయుసేనకు చెందిన యుద్ధ విమానమేనని తేలింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## జార్ఖండ్‌లోని ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం - డాక్టర్ దంపతులుసహా ఆరుగురు మృతి



**ధన్‌బాద్, జనవరి 28:** జార్ఖండ్‌లోని ఓ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు డాక్టర్ దంపతులున్నారు. శుక్రవారం రాత్రి ధన్‌బాద్ నగరం పురానాబజార్‌లోని హాజ్రా ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు మొదటి అంతస్తుకు వ్యాపించాయి. అగ్ని కీలలతో దట్టమైన పొగ కమ్ముకుంది. మొదటి అంతస్తులోని వారంతా ఆ సమయంలో నిద్రలో ఉండటం వల్ల ఈ ప్రమాదం నుంచి బయటపడలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో, ఇద్దరు డాక్టర్లుసహా మొత్తం ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. మరణించిన డాక్టర్ దంపతుల పేర్లు వికాస్ హాజ్రా, ప్రేమ హాజ్రా. ప్రమాదం జరిగినపుడు ఆస్పత్రిలో చిక్కుకున్న మరో 9మందిని స్థానికులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ప్రమాదం గురించి తెలియగానే రెండు ఫైర్ ఇంజిన్లను అధికారులు అక్కడికి పంపారు. ఆ 9మంది స్వల్పంగా గాయపడగా సమీపంలోని పాటలీపుత్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఆస్పత్రిలో మంటలు ఆర్పే యంత్రాలుగానీ, సెక్యూరిటీ సిబ్బందిగానీ లేకపోవడాన్ని అధికారులు గర్తించారు.

# థర్మల్ పవర్ కార్పోరేషన్‌కు రూ.4,854 కోట్ల లాభం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,854.36 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఈ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ నికర లాభం ఆర్జించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 4,626.11 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో ఎన్టీపీసీకి వచ్చిన మొత్తం ఆదాయం 33,783.62 కోట్ల రూపాయల నుండి 44,989.21 కోట్ల రూపాయలకు పెరిగింది. కాగా 2022 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబరు నెల వరకూ కంపెనీ సగటు విద్యుత్ టారిఫ్ ఏడాది క్రితం యూనిట్‌కు 3.95 రూపాయలతో పోలిస్తే 4.96 రూపాయలుగా ఉంది.



# శ్రీనగర్‌లో భారత్ జోడోయాత్ర.. పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శ్రీనగర్ వెళ్లారు. భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద భారత్ జూడో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రేవంత్‌రెడ్డితోపాటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి నాయకులు చామల కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతోపాటు సోమవారం ఉదయం గాంధీభవన్‌లో సైతం పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతోపాటు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీకి నివాళులు అర్పించనున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మార్కుల అంశంపై

# ప్రభుత్వ సానుకూల నిర్ణయం.. బిజెవైఎం పోరాట విజయం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్


**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మల్టిపుల్ జవాబులున్న ప్రశ్నలకు మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బిజెవైఎం కార్యకర్తలు, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట విజయం అన్నారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం పోరాడితే తప్ప స్పందించని నియంత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు. 317 జిఓను సైతం సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లున్న స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే స్పౌజ్ బదలీలను వర్తింపచేయడం అన్యాయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లతో పాటు ఎస్‌జిటి టీచర్లకు సైతం స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు.

# తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండదండలు

ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అవక తవకలపై అభ్యర్థులు పోరాటానికి ఎన్ఎస్‌యుఐ అండగా నిలిచిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్నారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిన టిఎస్ఎల్ పిఆర్‌బి మార్కులు కలిపిం దన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల న్యాయపోరాటానికి దిగివచ్చిన టిఎస్ఎల్‌పిఆర్‌బి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. తమ పోరాటం ఆగేది లేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ముఖ్యంగా లాంగ్‌జంప్ విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి



ప్రమాదం జరిగిన స్థలంలో బోల్తాపడిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటోను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# విద్యుత్ కోతలతో రైతుల మెరుపు ధర్నా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌ను కోతలు పెడుతుండడంతో సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయని వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వరంగల్ జిల్లాలోని రైతులు మెరుపు ధర్నాకు దిగారు. జిల్లాలోని నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నా, అధికారులు వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ధర్నాతో కేసముద్రం–నెక్కొండ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# జాతీయస్థాయి నేతలొస్తున్నారు.. సౌకర్యాలపై శ్రద్ధ పెట్టండి

● నాందేడ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పనులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోధన్ ఎమ్మెల్యే షకీల్, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభాస్థలితోపాటు పార్కింగ్ ప్రదేశాలు, బారీకేడ్లు, ఇతర పనుల ప్రగతిని పర్యవేక్షిం చారు. సిఎం కెసిఆర్‌తోపాటు జాతీయస్థాయి నేతలు వస్తున్నందున ఎవరికి ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణానికి చేరుకునే మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారన్నారు. ఫిబ్రవరి 5న నిర్వహించనున్న సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరను న్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. అదేవిధంగా మహారాష్ట్ర ప్రజలకు సైతం తెలంగాణ మోడల్ తరహా పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. భావసారూప్యత కలిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

ప్రతిపౌరుడు దేశభక్తితోపాటు

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి

● నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశభక్తితోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నమోమిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు అలవరుచుకుని సర్వేజనా సుఖినోభవంతు అనే ఉపనిషత్తు వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాలని అఖిల భారత హిందూ మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. అఖిల భారత హిందూ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పీఠాధిపతుల సమావేశంలో నిర్ణయించిన తీర్మానా లను సురేష్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విదేశీ, పాశ్యాత్య వ్యామోహంతో హిందు వులలో ఏర్పడిన నిర్లక్ష్యవైఖరితో హిందూ ధర్మానికి విఘాతం కలుగుతోందని మహాసభ అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, గుడిగోపురాలను, నాగరికతను కాపాడుకోవడంతో రోజురోజుకు వెనుకబడుతున్నామని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్మాని రక్షించండి ధర్మం మిమ్మల్ని రక్షిస్తుం దన్నది విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. మన సంస్కృతికి మూలాధారమైన గుడిగోపురాలు ధర్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ ధర్మచార్య సంస్థాన్ ప్రధాన కార్యదర్శి శ్రీయోగి పీఠం యోగి అతిద్వేశ్వరానంద పర్వత స్వామీజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీనివాసవ్రతధార జీయర్, రామాయణం దాసస్వామిజీ, త్రిదండి కరపత్రి మహారాజ్‌తోపాటు దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

# సాగుకు ప్రాధాన్యత ఇవ్వని బ్యాంకులు

అన్ని రుణాలు రూ.6,43,750 కోట్లు
యాసంగిలో ఇచ్చింది రూ.13 వేల కోట్లే
రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదిక

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అభివృద్ధి పనులకే ఎక్కువ రుణాలు ఇస్తుండగా, వ్యవసాయానికి తక్కువగా ఉంది. జిల్లాలన్నింటిలో వివిధ రంగాలకు అన్ని బ్యాంకులు ఇచ్చిన రుణాల మొత్తం 6,43,750 కోట్ల రూపాయలుగా లేక్క తేలింది. అయితే యాసంగి సీజనులో 21 వేల కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి గాను దాదాపు 90 శాతంకు పైగా ఈ సీజనులో సాగు కాగా, రైతులకు బ్యాంకులు ఇచ్చింది మాత్రం 13 వేల కోట్ల రూపాయలుగానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు రుణాల పంపిణీ ఎక్కువగా ఉంది. ఈ మేరకు ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం రుణాలు డిపాజిట్ల నిష్పతి రాష్ట్ర సగటు తెలంగాణలో 100 శాతంగా నమోదైంది. జాతీయ సగటుకు ఇది 74 శాతంగా ఉంది. కానీ జాతీయ సగటు కన్నా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువగా రుణాలు పంపిణీ చేశాయి. రంగారెడ్డి జిల్లాలో 68 శాతం, మేడ్చల్‌లో 70 శాతం తక్కువగా రుణాలు పంపినీ చేసినట్లు నివేదికలో వెల్లడైంది. రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో డిపాజిట్లతో రుణాలు పోల్చితే 222 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 194 శాతం, నల్లగొండ జిల్లాలో 189 శాతం మేర అధికంగా రుణాలు ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 35,496 కోట్ల రూపాయల మేర జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, రుణాలు మాత్రం 68 శాతం చొప్పున 23,984 కోట్ల రూపాయలుగా ఉంది. అదేవిధంగా సొమ్ము ఎంత ఉందనే లెక్కలను పరిశీలిస్తే అత్యల్పంగా ములుగు జిల్లాలో 27 బ్యాంకుల్లో 861 కోట్ల రూపాయల డిపాజిట్లుగా ఉండగా, 1,025 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. అత్యధికంగా హైదరాబాద్‌లోని 1,210 బ్యాంకుల్లో 3,70,356 కోట్ల రూపాయల మేర డిపాజిట్లు ఉండగా, అంతకన్నా ఎక్కువగా 3,79,026 కోట్ల రూపాయలను రుణా లుగా పంపిణీ చేశాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 63 శాతం కేవలం 3 జిల్లాల్లోనే ఉండటం విశేషం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని బ్యాంకుల్లో భారీగా డిపాజిట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,582 వివిధ బ్యాంకు శాఖలు ఉండగా, వీటిల్లో డిపాజిట్లుగా 6,40,566 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డిపాజిట్లలో కేవలం ఈ మూడు జిల్లాల్లోనే 63.7 శాతం డిపాజిట్ల సొమ్ము ఉండటం గమనార్హం.


# వైద్యం అందని రోగుల అవస్థలు మీకు కనిపించడం లేదా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై
వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య అందక రోగులు పడుతున్న అవస్థలు, ఆర్తనాదాలు మీకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లు ఉందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేసిన హెల్త్ రిపోర్టు అన్నారు. అబద్దాలు అతికినట్లు చెప్పినా అవి నిజాలు అయిపోవు మంత్రి అన్నారు. పరికరాలు సమకూర్చినం, భవనాలు కట్టినం అన్ని గొప్పలు చెప్తే సరిపోతుందా అన్నారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వస్తున్న రోగుల సంఖ్య ఎంత? వారికి వైద్య అందిస్తున్న సిబ్బంది ఎంత అన్నారు.
వైద్యం అందక రోగుల అర్ధనాదాలు మీకు కనిపించవు అన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యం అందక చచ్చే చావులు కనిపించవు అన్నారు. మెటర్నిటీ మరణాలను ఆపలేని మీ ప్రభుత్వం, మెరుగైన వైద్యంలో తెలంగాణ నెంబర్ వన్ చెప్పడం సిగ్గు చేటు అనిపించడం లేదా అన్నారు.
ఆసుపత్రుల్లో నర్సులు ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ఇతర సిబ్బంది ఉండరన్నారు. ఎక్స్ రే, సిటీ స్కాన్, టీఫా స్కాన్ లాంటి యంత్రాలకు టెక్నిషియన్‌లు లేక ఎన్నో ఆసుపత్రులు మూలకుపడ్డాయన్నారు. జిల్లా ఆసుపత్రిలో 300 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 30 మందితో వైద్య అందించడం అభివృద్ధి అంటారా అటూ ప్రశ్నించారు. మహానేత హయాంలో అద్భుతంగా అమలయిన ఆరోగ్యశ్రీని పథకాన్ని డెత్‌బెడ్ ఎక్కించా రన్నారు. రూ.800కోట్ల బకాయిలు పెట్టారు. మీరు బిల్లులు ఇవ్వడంలో కార్పోరేట్ దవాఖనాలు కేసులు తీసుకోవడం మానేసినట్లు తెలిపారు. 108ని కోమాలో, 104ను మాయం చేశారన్నారు. మొత్తం మీదరు చెప్పిన ఆరోగ్యశ్రీ ప్రగతిని మసిపూసి మారేడు కాయ చేసినట్లుగానే ఉందన్నారు.

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసి జాబితాలో చేర్చాలి

బిసి సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



సంఘీభావం తెలుపుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్, లింగ బలిజలను వెంటనే ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని ఆవిష్క రించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లకు రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, పంచాయత్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్నారు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జాబితాలో తామున్నామని, ఉన్నామని, ఈ పార్లమెంట్‌లోనే తమను ఎంబీసీ జాబితాలో చేర్చే విధంగా తీసుకోవాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంఘమేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి జి.దినేష్ పాటిల్, సంఘం జిహెచ్ఎంసి విభాగం అధ్య క్షుడు పి.శివశరణ్, యువజన అధ్యక్షుడు కె.రాజప్ప, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ సోమశేఖర్, అధ్యక్షురాలు శెట్టి మంజుల, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పి.భరత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనవనరుల దోపిడీపై ఢిల్లీలో నేడు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం దీక్ష

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మౌనదీక్ష చేపడుతున్నారు. సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్‌వద్ద దీక్ష చేపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడిపై ఈ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కెసిఆర్ పాలనపై సెమినార్ ఉంటుందన్నారు. యోగేంద్ర యాదవ్ వంటి వక్తలు కెసిఆర్ పాలనపై మిగిల్చిన నష్టంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి సంస్థల విభజన ఇంకా జరగలేదని, విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం కూడా అమలు కాలేదని కోదండరాం అన్నారు. కృష్ణానదీ జలాల్లో 170 టిఎంసిల నీరు మాత్రమే తెలంగాణకు దక్కిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వాటాతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం అసాధ్యం అన్నారు.

# సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**పార్టీని బలోపేతం చేయాలి**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గురువారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మేధావులపైన కుట్ర కేసులు పెడుతుందన్నారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు కూడా దక్కకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పెట్లో ప్రధాని మోడీ దాచిపెడుతుండడంతో కార్పోరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశంలో కోట్లా మంది ప్రజలు ఉపాధి కరువై ,విద్య వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాన్నారు. పాలక ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు పోరాటలు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే సీపీఐ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,494పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 2504 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,92,747మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,363మంది కోలుకోగా (99.51 శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదు అయ్యింది.

# వ్యవసాయం అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు సత్యబాబుబోస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతార్త:** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఃలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బిడిఎ సత్యబాబుబోస్ డిమాండ్ చేశారు. ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో తెలంగాణ అగ్రి నెట్వర్క్, సిబిజిఎ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ రాష్ట్ర సమన్వయకర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతంకుపైగా కేటాయించాలని, కనీస మద్దతు ధర అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో విత్తనాలు అందించాలని, తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పిఎంసి నేతలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఈ యేడాది ఆఖరు నాటికి వరంగల్ హెల్త్‌సిటీ భవనం పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

● నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ సిటీ నిర్మాణం పరిశీలించామని. వరంగల్‌లో పాటు ఇతర తెలంగాణ ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం అందిచేందుకు సీఎం కేసిఆర్ రెండువేల పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. 2023 చివరి నాటికి భవనం నిర్మాణం అవుతుందన్నారు. దసరా నాటికి పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి, ఏజెన్సీ, వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. రాత్రి పగలు కష్టపడాలన్నారు. మొత్తం 16.50లక్షల ఎస్ఎఫ్‌టిలో 24 అంతస్తుల నిర్మాణం జరుగుతుందన్నారు. వరంగల్ హెల్త్‌సిటి చారిత్రాత్మక భవనం రాష్ట్రానికే కాదు దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు ఇక్కడ అవదబోతున్నాయన్నారు. 216 ఎకరాల్లో ఈ హెల్త్ సిటి రూపు దిద్దుకుంటుందన్నారు. అవయవ మార్పిడి ఆరేషన్లు కూడా వరంగల్‌లో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. హైదరాబాదన తర్వాత వరంగల్‌ను అంతగా అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తున్నారన్నారు. రాజకీయాల కోసం కొందరు విమర్శలు చేస్తారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా విమర్శలు చేశారు విమర్శలు చేసినోల్లే ఇవాల నోరెళ్ల బెడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు.. అనే వారు ఇప్పుడు నేను పోత బిడ్డో సర్కారు దావఖానకు అంటున్నారు. ఎంబిబిఎస్ సీట్లలో తెలంగాణ నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది. పీజీ సీట్లలో రెండో స్థానంలో ఉంది. మెడికల్ చదువుల కోసం మన పిల్లలు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కృషి చేస్తున్నాం. సమాఖ్య రాష్ట్రంలో మెడికల్ విద్యలో వెనుకబడ్డాం. తెలంగాణలో మంచి పథకాలు అమలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలు చెబుతున్నారు. డిల్లీలో పంజాబ్‌లో కంటి వెలుగు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కలెక్టర్లు గోపి, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నిర్మాణం సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు కావాలంటే బిఆర్ఎస్‌తోటే సాధ్యం

నాందేడ్‌లో సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర నాందేడ్ సభ సన్నాహకాల్లో భాగంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం నాందేడ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అప్పారావు పేట్, పివిని, ఇస్లాపూర్, హిమాయత్‌నగర్ గ్రామాలలో కలియతిరిగారు. మంత్రికి స్థానిక ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు కాలనీల్లోకి వెళ్లి వృద్ధులతో మంత్రి ముచ్చటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదని, ఫెన్షన్లు రావడం లేదని, గూడుకు నోచుకోవడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను తమకు సైతం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తెలంగాణ తరహాలో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ జాతీయ పార్టీని స్థాపించాం న్నారు. నాందేడ్ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతంచేయాలన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు తెలంగాణ మోడల్ అభివృద్ధిని కోరుకుంటున్నాన్నారు. తెలంగాణాలో అమలవుతున్న పథకాలు మాకు సైతం కావాలని కోరుతున్నారని తెలిపారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించిన పరీక్షకై దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఒక ప్రకటనలో 14 టీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీలో 575 సీట్లు, బైపీసీలో 565 సీట్లు ఉన్నాయి వీటిలో అడ్మిషన్లకు మొత్తం 1,140 మంది గిరిజన విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నారు. ఈ మొత్తం సీట్లలో బాలులకు 660, బాలికలకు 480 సీట్లు ఉన్నాయని ఆ ప్రకటనలో తెలిపింది.

## బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష

● అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ



**గువహాటి, జనవరి 28:** బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష తప్పదని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ హెచ్చరించారు. రానున్న ఐదారు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ బాలికల్ని వివాహం చేసుకున్నవారిని గుర్తించి అరెస్ట్ చేస్తామని తెలిపారు. 14 యేళ్లలోపు బాలికల్ని వివాహం చేసుకున్నవారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తామన్నారు. శనివారం గువహాటిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. బాల్య వివాహాల వల్లే రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేట్ అధికంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత వయసు కన్నా ముందు లేదా ఆలస్యంగా పిల్లలు జన్మించడం వల్ల రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన గుర్తు చేశారు. 22 నుంచి 30 యేళ్ల మధ్య పిల్లల్ని కనడం అన్నివిధాలా శ్రేయస్కర మన్నారు. చిన్న వయసులో పిల్లల్ని కనడాన్ని వ్యతిరేకిస్తున్నాం.. అదేవిధంగా ఆలస్యంగా పిల్లల్నికన్నా నష్టాలేనని ఆయన తెలిపారు. ఉద్యోగాల్లో పడి పిల్లల్ని కనడం వాయిదా వేసుకోవద్దన్నారు. సంప్రదాయికంగా వివాహం చేసుకున్నాసరే..14 యేళ్లలోపు బాలికలపై లైంగిక చర్యలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తామని అస్సాం ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. అలాంటి పురుషులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. వివాహానికి చట్టపరంగా కనీస వయసు 18 యేళ్లని హిమంత బిశ్వశర్మ స్పష్టం చేశారు. అంతకంటే తక్కువ వయసున్న బాలికల్ని వివాహం చేసుకుంటే కేసులు నమోదు చేసి, జీవిత ఖైదు పడేలా చూస్తామన్నారు. దీనిపై ఇప్పటికే ఆ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్నవారిపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద శిక్షించనున్నట్లు హెచ్చరించింది. అస్సాంలో దాదాపు 31 శాతం వివాహాలు తక్కువ వయసులోనే జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

## ఆర్టీసి బస్సుల్లో రేడియోల ఏర్పాటు!

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** ప్రయాణికులకు మరింతగా చేరువయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసి) ముందుకు వెళుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల ప్రయాణం వినోదాత్మకంగా, సంతోషంగా కొనసాగేందుకు బస్సులో టిఎస్ ఆర్టీసి రేడియో'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దానిపై పూర్తి స్థాయిలో కసరత్తు చేసిన ఆర్టీసీ పైలట్ ప్రాజెక్టుగా నగరంలోని 9 ఆర్డీనరీ,మెట్రో బస్సుల్లో ఈ రేడియోను అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్ భవన్‌లో,కూకట్‌పల్లి డిపో బస్సులో ఈ రేడియోను ఆర్టీసి ఎండీ విసి సజ్జనార్ శనివారం ప్రారంభించారు. అనంతరం రేడియో పనితీరును పరిశీలించారు. రేడియో ఏర్పాటు,అది పనిచేస్తున్న విధానం, సౌండ్, తదితర విషయాల గురించి ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(ఆపరేషన్స్) పివి మునిశేఖర్, కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మహ్మద్,మెకానికల్ సూపరింటెండెంట్ జయరాం, ఎలక్ట్రిషీయన్ కేవీఎస్ రెడ్డిలను ఎండి సజ్జనార్ అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 9 సిటీ బస్సుల్లో ఏర్పాటు చేసిన టిఎస్ ఆర్టీసి రేడియో ప్రయాణికులను అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా బస్సుల్లో శనివారం నుంచే రేడియో సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ రేడియోలో మంచి పాటలతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను, ఆర్టీసి అందిస్తోన్న సేవలను ప్రయాణికులకు వివరిస్తున్నామని ఎండీ పేర్కొన్నారు. మహిళ,పిల్లల భద్రత,సైబర్,ఆర్థిక నేరాలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తామని, నీతి కథలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

## గొర్రెలైనా ఇవ్వండి.. మా డబ్బులైనా ఇవ్వండి

రోడ్డెక్కిన యాదవ, గొల్ల కురుమల సంఘాలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** సర్కార్ గొర్రెల కోసం డబ్బులు కట్టించుకుని నెలల తరబడి అవుతున్నా వాటిని పంపిణీ చేయడం లేదని పలువురు యాదవులు, గొల్ల కురుమలకు చెందిన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గొర్రెలైనా ఇవ్వండి లేదంటే మేము కట్టిన డబ్బులనైనా తిరిగి ఇవ్వాలని ఆయా సంఘాల సభ్యులు పలువురు రోడెక్కారు. పెద్దపల్లి జిల్లాలో కాల్వ శ్రీరాంపూర్ రహదారిపై శనివారం యాదవ, కురుమ సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. దీంతో కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్దపల్లి, సుల్తానాబాద్ వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 2వ విడతగా సర్కార్ సబ్సిడీ గొర్రెల కోసం మండలంలోని 24 గ్రామ పంచాయితీల పరిధిలోని 835 మంది గొల్ల, కురుమలలో 299 మంది సభ్యులు డీడీలు తీసి పశు సంవర్ధక శాఖ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

## అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్రం సమాధానం చెప్పాలి

హిండెన్‌బర్గ్ నివేదికపై కేంద్రానికి మంత్రి కెటిఆర్, కవిత ప్రశ్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు, అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి ట్విట్టర్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. అదానీ గ్రూప్ స్టాక్‌ల్లో ఎల్ఐసీ, ఎస్‌బిఐ సంస్థలు రూ.77 వేల కోట్లు, రూ.80వేల కోట్లు ఎందుకు పెట్టాయి? ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలను ఆలా నెట్టిందెవరు? ఈ మొత్తం వ్యవహారంలో వారికి ఎవరు సహాయం చేశారు? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. సమాధానం చెప్పాల్సిన తీవ్రమైన ప్రశ్నలు ఇవి అంటూ కెటిఆర్ పేర్కొన్నారు. హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలు అదానీ గ్రూపు షేర్లను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు,షేర్ల పతనం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులపై ఆమె ట్విట్టర్ ద్వారా స్పందించారు. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని... ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయ తెలిసిందే. ఈ నివేదిక వెల్లడైన తర్వాతే ఎల్ఐసి,ఎస్‌బిఐ,ఇతర కంపెనీల షేర్లలో తగ్గుదల,ఒడుదొడుకులు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. ఈ పరిణామాలపై ప్రతీ ఒక్క భారతీయుడికి సమాధానం చెప్పాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. దీనిపై నెలకొన్న అన్ని సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,సెబీ చీఫ్ మాధవి పూరీ బుచ్ దిద్దుబాటు చర్యలు ప్రారంభించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన మిలియన్ల మంది పెట్టుబడిదారులు,వారిపై ఆధారపడిన కుటుంబాలతో ప్రభుత్వం తరఫున మాట్లాడాలని కవిత విజ్ఞప్తి చేశారు.

## డిజిపి ఆఫీస్ ముట్టడి.. బిజెవైఎం నాయకులపై కేసు నమోదు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం నాయకులపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ సహా 20 మందిపై క్రిమినల్ ట్రెస్‌పాస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ విషయంలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు.ఒక్కసారిగా వచ్చిన నాయకులు ప్రధాన కార్యాలయ గేటును తోసుకొని లోపలికి వెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం,తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

డిల్లీ లిక్కర్ స్కామ్

## కంపెనీల సమాచారం గోప్యంగా ఉంచాలి

సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌పై 2న కోర్టు నిర్ణయం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్న సమీర్ మహేంద్రు కోర్టును ఆశ్రయించాడు. సోదాల్లో భాగంగా ఈడీ,సిబిఐ ఆధికారులు స్వాధీనం చేసుకున్న ఫైళ్లు,ఇతర వివరాలు బయటపెట్టొద్దని ఆదేశించాలంటూ రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. చార్జ్‌షీట్‌లోని సమాచారం బయటకు వెళ్తే తన వ్యాపారాలకు ప్రమాదమని 1,97,000 మెయిల్స్‌ను ప్రత్యర్థులు ఉపయోగించుకునే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. రహస్య ఒప్పందాలు లీకైతే న్యాయపరమైన ఇబ్బందులు వస్తాయని సమీర్ మహేంద్రు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అందుకే కంపెనీల వ్యక్తిగత సమాచారం బయటపెట్టకుండా చూడాలని ఆదేశించాలని కోరారు. పిటీషనర్ వాదనలు విన్న న్యాయమూర్తి సమీర్ మహేంద్రు విజ్ఞప్తికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై ఫిబ్రవరి 2న నిర్ణయం తీసుకుంటామని రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రకటించింది. అదే రోజున ఆర్డర్ ఇవ్వనున్నట్లు చెప్పింది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డిసెంబర్ 6న 13,657 పేజీల సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తొలి చార్జ్‌షీట్‌లో ఎ1గా సమీర్ మహేంద్రు, ఏ2,ఏ3,ఏ4,ఏ5లుగా ఆయనకు సంబంధించిన కంపెనీలపేర్లు చేర్చింది.

సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో ఈడీ ఐదుగురు వ్యక్తులు,7 కంపెనీల పేర్లతో పాటు సౌత్ గ్రూప్,రూ.100 కోట్ల మనీ లాండరింగ్ అంశాలను ప్రస్తావించింది. ఈడీ ఇప్పటి వరకు సమీర్ మహేంద్రుతో పాటు శరత్ చంద్రారెడ్డి,బినయ్ బాబు,అభిషేక్ బోయినపల్లి,విజయ్ నాయర్,అమిత్ ఆరోరాలకు లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉన్నట్లు తేల్చింది.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

టిపిసిసి గల్ఫ్ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

2014లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1700 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలలో మృతి చెందారన్నారు. ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్‌లో శవపేటికల రిజిస్ట్రర్ సాక్ష్యం అన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామి ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు.

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రూ.1500కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని, యేడాది రూ.18వేల కోట్ల చొప్పున గడిచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1.53లక్షల కోట్ల రూపాయలు పంపించారన్నారు. తమ చమ చుక్కల ద్వారా సంపాదించిన సొమ్మును స్వదేశానికి పంపిన వలస కూలీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వాలు విస్మరించాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి అన్నారు.

## రైతుల ఆత్మహత్యలపై సిఎం కెసిఆర్‌వి పచ్చి అబద్ధాలు

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు లేవని ముఖ్యమంత్రి కెసిఆర్ పచిచ అబద్దాలు మాట్లాడటం సిగ్గుచేటు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బంజారా హిల్స్‌లో ఇచ్చే నీరు, తండాలో కూడా ఇస్తున్నా మని డంబాచారాలు కొడుతున్న ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో కూడా మిషన్ భగీరథ నీరే తాగుతున్నారో లేదో ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాడ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీరు తాగి జోగులంబ గద్వాల్ జిల్లాలో నలుగురు మృతిచెంది, వందలాది మంది ఆసుపత్రి పాలైన విషయం ముఖ్యమంత్రి మరిచిపోయినట్లు ఉందని డికె అరుణ ఎద్దేవా చేశారు.

## జలమండలి సేవలు అద్భుతం

తమిళనాడు అదనపు సిఎస్ మురుగానందం

నగరంలో పర్యటించిన తమిళనాడు బృందం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర వాసులకు జలమండలి అందిస్తున్న సేవలు అద్భుతమని చెన్నై వాటర్ బోర్డు అధికారులు కొనియాడారు. తమిళనాడు నుంచి ముగ్గురు అధికారులతో కూడిన బృందం జలమండలి అందిస్తున్న సేవలు, మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో అవలంబిస్తున్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, రెవెన్యూ అంశాల గురించి అధ్యయనం చేసేందుకు శనివారం నగరానికి వచ్చారు. అదనపు చీఫ్ సెక్రటరీ మురుగానందం, చెన్నై వాటర్ బోర్డు ఎండి కిర్లోష్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ రామస్వామిలు ఉన్నారు. జలమండలి కార్యాలయానికి వచ్చిన వారికి జలమండలి ఎండి దానకిషోర్ తాగునీటికి, మురుగునీటికి సంబందించి సేవలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వారికి వివరించారు. మురుగునీటి శుద్ధిప్రక్రియ, ఎస్‌టిపిల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జెట్టింగ్ మిషన్‌లు, కార్మికుల భద్రత, డిజిటల్ మానిటరింగ్ తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా ముందుగా వారు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 6లోపర్యటించారు. సెవన్ క్రాక్ టెక్నాలజీ గురించి వివరించారు. రోబోటిక్‌యంత్రాలను, యుజిడి పైప్‌లైన్ తదితర అంశాలను వివరించారు.



హీరో రాజశేఖర్‌కు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్‌ను బహూకరిస్తున్న దామోదర్‌గుప్తా, బండారు సుబ్బారావు, రామకృష్ణ, పద్మారావు, శాస్త్రి, ఆమని, అశోక్ తదితరులు

## తెలుగునాట అందాలనటుడు శోభన్‌బాబు

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా

87వ జయంతి కార్యక్రమంలో నటులు రాజశేఖర్, జీవిత దంపతులకు సిల్వర్‌క్రౌన్ బహూకరణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్టీఆర్, ఎన్ఆర్‌లకు సమకాలీనుడైన శోభన్‌బాబు యావత్ తెలుగునాట అందాల నటుడు, క్రమ శిక్షణకు మారుపేరు. తాను పోషించిన అన్ని పాత్రలకు జీవంపోసి ప్రేక్షకుల హృదయాల్లో కలకాలం చిరస్థాయిగా నిలిచిపోయే మహారాజు అని కొని యాడుతూ, నగరంలో విగ్రహంతోపాటు మంచి కూడలిలో శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తి కృషిచేస్తానని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హామీనిచ్చారు. ప్రముఖ సినీనటులు హీరో రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు అధ్యక్షోపన్యాసంలో శోభన్‌బాబు అందానికి, నటనకు మరెవ్వరూ సాటిలేరన్నారు. ఆయన పేరున సిల్వర్‌క్రౌన్ స్వీకరిస్తున్న రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. శోభన్‌బాబు 87వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హీరో రాజశేఖర్, జీవిత దంపతులకు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్-2023 బహూకరణ కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి రాజశేఖర్, జీవిత దంపతులను ఘనంగా సత్కరించి శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ బహూకరించి ఎంతగానో అభినందించారు.

## వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు

కల్యాణానికి కదలివస్తున్న అశేష భక్తజన సందోహం

**నార్కట్‌పల్లి , జనవరి 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న పార్వతీ జడల రామలింగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. నేడు తలంబ్రాలు, నేటిరాత్రి (తెల్లవారితే ఆదివారం 4గంటలకు) స్వామిఅమ్మవార్ల కల్యాణ వైభోగం జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది. అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, పి.నీలకంఠశివా చార్య, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ శైవాగమశాస్త్ర ప్రకారం ఉత్సవాలను ప్రారంభించి మంత్రి, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లతో ఆలయ మహామండపంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి మహామండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలలో కలియతిరిగి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యేకు సూచించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు అన్ని ఆయన అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్,క్యూలైన్లు వంటి అన్ని సదుపాయాలను కల్పించారన్నారు



### గట్టుపై ఉత్సవ శోభ

ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గట్టుపై ఉన్న స్వామివారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి.కళ్యాణ వేదిక ఎదురుగానే యాగశాలను నిర్మించి హోమములను జరుపుతున్నారు.

### బ్రహ్మోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

ఉదయం గవ్యాంత పూజలు, మార్జనలు, గర్తన్యాసం, యంత్రస్థాపన,శిఖర స్థాపనలు, పూర్ణా హుతి, విశిష్ట అతిథుల సమక్షంలో మంగళవాయిద్యాలతో, వేదపఠనంతో,ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, ఆశీర్వచనము,మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అంకురార్పణ,మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన,దీక్షాహోమము,ధ్వజారోహణ. రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.

## రైతు ఆత్మహత్యలపై రాజకీయాలు.. పచ్చి అబద్ధాలు

24 గంటల నాణ్యమైన కరెంటు ఎక్కడ?

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల కోసం దొర రైతు ఆత్మహత్యలపైన అబద్దాలు పలకడం సిగ్గుచేటు అని, నోరు తెరిస్తే అబద్దాలేనని మరోసారి కెసిఆర్ సారు నిరూపించారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణాను అప్పుల తెలంగాణాగా, ఆత్మహత్యల తెలంగాణాగా మార్చిన కెసిఆర్ రైతుల గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు రైతుల ఆత్మహత్యలను వెల్లడించినా, ఆ లెక్కలు దొర కంటికి కన్పిఇంచడం లేదన్నారు. యేటా ఎన్‌సిఆర్‌బి ఆత్మహత్యలు గణాంకాలు విడుదల చేస్తున్న, దొరగారికి నెత్తికి ఎక్కడలేదన్నారు. ముఖ్యమంత్రికి కంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి 2022 వరకు రైతుల ఆత్మహత్యల వివరాలను షర్మిల వెల్లడించారు. మొత్తం 5987 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, రికార్డుకు ఎక్కని వారు మరో మూడు వేల మంది ఉన్నారన్నారు. ఎరువులు ఫ్రీ అన్నాడు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇక కరెంట్ షాక్‌కొట్టిందన్నారు.

## వినరో భాగ్యము విష్ణుకథ లిరికల్ సాంగ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది. ఇదివరకే



విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి దర్శన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా బాబు వ్యవహరిస్తున్నారు.. సత్యగమిడి, శరత్ చంద్రనాయుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఫిబ్రవరి 17న విడుదల కానుంది.

# గుండెల మీద చెయ్యేసుకుని వచ్చేయచ్చు ఈసినిమాకు: విశ్వక్‌సేన్


vaartha.com

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓవైపు భారీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న సినిమాలతో పెద్దవిజయాలను అందుకుంటుంది.. దానికి ఉత్తమ ఉదాహరణ డీజే టిల్లు.. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈ ఏడాది కూడ ఆ స్థాయిలో అలరించటాఇకి సితార సంస్థ రెడీ అవుతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా 'బుట్టబొమ్మ'.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన వినోదంలో కథేముందో పాటకు ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. యువత ఈసిఇమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.. ఈనేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ఎంఎంబి మాల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడకకు యువసంచలనం విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా విడుదలైన ట్రైలర్, టైటిల్‌కు తగ్గట్టే అందంగా ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. బుట్టబొమ్మ కథ ఆరకు ప్రాంతంలో జరుగుతుంది.. అరకులోని అందమైన లొకేషన్స్‌ను చూపిసూఇ ట్రైలర్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.. ఇందులో అనిఖా సురేంద్రన్ ఒక సాధారణ మధ్యతరగతి యువతిగా కన్పిస్తోంది.. చిన్నచిన్న కోరికలు , కొన్ని బాధ్యతలు, వయసొచ్చిన ఆడపిల్ల ఉన్న తండ్రి పడే ఆందోళన మధ్య ఆమె పాత్ర పరిచయమైంది.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, నిజానికి ఈ చిత్రంలో తాను నటించాల్సి ఉందన్నారు. కానీ డేట్స్ కుదరకపోవటంతో చేయలేకపోయానని అన్నారు. ఇది నాకు




చాలా ఇష్టమైన కథ అన్నారు. గుండెల మీద చేయివేసుకుని వచ్చేయెచ్చు ఈసినిమాకు అంత బాగుంటుందని అన్నారు. అనిఖా, సూర్యలకు మొదటి సినిమాకే సితార బ్యానర్‌లో వంశీగారి నిర్మాణంలో నటించే అవకాశం రావటం అదృష్టమని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఇది ఒక మంచి పల్లెటూరి కథ అన్నారు. అయిదేళ్ల క్రితం ఉయ్యాల జంపాల అనే సినిమా చూశామని, అలాంటి సినిమాలో సస్పెన్స్‌లు, ట్విస్టులు ఉంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందన్నారు. ఈ సినిమా ఈ మధ్య చిరంజీవి గారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి ఇలా ఎక్కువగా మాస్ చిత్రాలు చూశామని, ఇపుడు క్లాస్ సినిమా చూస్తారన్నారు. సస్పెన్స్‌తో కూడిన ఒక విలేజ్ లవ్‌స్టోరీ అన్నారు. కార్యక్రమంలో అనిఖా సురేంద్రన్, , సూర్య వశిష్ట, నటి నవ్యస్వామి మాట్లాడారు.

## మాస్ మహారాజా రవితేజ 'రావణాసుర' స్పెషల్ సాంగ్ రిలీజ్ డేట్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. ఫస్ట్, స్పెషల్ ట్రాక్ గురించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని మొదటి పాటను భీమ్స కలిసి సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని మొదటి పాటను పాపులర్ మ్యూజిక్ వేదిక్ బ్యాండ్ శాంతి పీపుల్ చేతుల మీదుగా ఫిబ్రవరి 5న హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్ వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రం లో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కార్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవికి రావణాసుర ను థియేటర్లలో విడుదల చేయనున్నారు.




## వైరల్ అవుతున్న 'మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ' కవర్‌సాంగ్

పెళ్లిసందడి సినిమాలోని మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ... అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. వేటూరి రచన, కీరవాణి సంగీతంలో చిత్ర ఆలపించగా, అప్పట్లో కె.రాఘవేంద్రరావు అద్భుతంగా తెరకెక్కించారు. అప్పటి హీరోయిన్ రవళి అందంతోపాటు తన అభినయాన్ని కూడ




అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇదే పాటను మళ్లీ వర్ధమాన నటి రేఖా భోజ్ రీక్రియేట్ చేశారు.. అంతేకాకుండా ఈ కవర్ సాంగ్‌ను రాఘవేంద్రరావు చేతులమీదుగానే లాంచ్ చేయగా, యూట్యూబ్‌లో విడుదలైంది.. ఆ పాట పాట ఫ్లేవర్ ఎక్కడా పోకుండా చాలా అందంగా చిత్రీకరించిన ఈ పాటలో నటి రేఖా భోజ్ అభినయం , అందం హైలెట్‌గా నిలిచాయని నెటిజన్లు అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది..

## హీరో అరవింద్ కొత్త చిత్రం ఎస్.ఐ.టి ఫస్ట్‌లుక్

అరవింద్ కృష్ణ రతజ్ రామన్ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటించిన చిత్రం ఎస్ఐటి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అరవింద్ కృష్ణరజత్ రాఘవ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..



విబిఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. స్క్రీన్‌ప్లే హైలెట్‌గా నిర్మితం అవుతోంది.. కౌశిక్ మేకల అనిల్ రాథోడ్,రుచిత సాదినేని ముఖ్యపాత్రలు పోషించారు.. ఇప్పటికే విడుదలైన ఈ సిసిమా టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ బంపర్ ఆఫర్

ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న దహనం అనే సినిమా మార్చి రెండో వారంలో విడుదలకు సిద్ధమైంది.. ఒక నాలుగు దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని యదార్థ సంఘటనలు ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రం ఇప్పటికే ఆరు అంతర్జాతీయ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందకుంది.. ఈచిత్రంలోని గరళం తాగినోడు గంగమ్మ మొగుడు అనే పాట పాట మంచి సాహిత్య విలువలతో ఆలోచింపజేసేలా ఉంది.. ఈ పాటను రిలీజ్ చేస్తూ పాడితే లక్ష, ఆడితే లక్ష మరియు తదుపరి



చిత్రంలో అవకాశం అనే పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్మాత డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ పాట ఒఎఫ్ఎం యూట్యూబ్ ఛానల్‌లో ఉంచటం జరిగింది.. ఈపాటను డౌన్‌లోడ్‌చేసుకుని తమదైన బాణీలో పాడి లేదామంచి డ్యాన్స్ కంపోజ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు.. ఎవరి పోస్ట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు.. హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు.. ఫిబ్రవరి 28 వరకు పోటీ దారులు వారి పాటను పంపొచ్చని అన్నారు. కార్యక్రమంలో హీరో ఆదిత్యఓం. డైరెక్టర్ మూర్తిసాయి పాల్గొన్నారు.

## చెడ్డిగ్యాంగ్ తమాషా.. సంగతులు



అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# స్ఫూర్తి 'పద్మా'లు వీరే!

సేవ, కళ, సైన్స్.. ఎంచుకున్న రంగమేదైనా మనసా, వాచా తమ జీవితాలని అంకితం చేశారు. ప్రతి క్షణం తమదైన ముద్ర కోసం తపిచారు. మరెంతోమంది జీవితాల్లో స్ఫూర్తి వెలుగులని నింపగలిగారు. అందుకే నేడిలా పద్మాలై వికసించారు.

**నిరాడంబరతకు నిదర్శనం....** 'ఇంత చదువుకున్నావ్.. నీవల్ల ఇతరులకొచ్చిన ఉపయోగమేంటి? అన్న కూతురి ప్రశ్నతో సేవపై దృష్టి పెట్టానంటారు **సుధామూర్తి.** ఇంజినీరింగ్ చదివి టాటా సంస్థలో ఇంజినీర్‌గా, యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గానూ పని చేశారు. 1996లో.. 45 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు,



ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, వైద్య సహకారం, గ్రామీణాభివృద్ధి, కళలు, సంస్కృతి, స్వయం ప్రతిపత్తి సాధించేలా శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాల్ని దీని ద్వారా నిర్వహిస్తు న్నారు. ఈ ఫౌండేషన్‌కు సుధామూర్తే ఛైర్పర్సన్. 2021లో పదవీ విరమణ తీసుకొని మూర్తి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నారు సెక్స్ వర్కర్ల జీవితాలను మార్చి వాళ్లకి ఓ మార్గం చూపించడంలోనూ కృషి చేస్తున్నారీవిడ. సేవను పనిలా కాక పిల్లల్ని పెంచినంత బాధ్యతగా చేయాలంటారీమె. ఈ సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు అందుకున్న ఈవిడని 2006లో పద్మశ్రీ. ఈ ఏడాది పద్మభూషణ్ వరించాయి. ఆడంబరాలకు దూరంగా ఉండే 72 ఏళ్ల సుధా.. 30కిపైగా పుస్తకాలనూ రచించారు.

**'లత' అనుకునేవారు....** ఏడుగురు తోబుట్టువుల్లో పెద్ద **సుమన్ కళ్యాణ్‌పూర్.** స్వస్థలం కర్ణాటక అయినా పుట్టింది ఢాకా (1993)లో. తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. అభిరుచితో సంగీతం నేర్చుకున్నా ఇంట్లోవాళ్ల ముందే పాడేవారు. ఓసారి తప్పక కళాశాలలో పాడినప్పుడు సినిమాలో పాడే అవకాశమొచ్చింది. ఈ గొంతు లతా మంగేష్కర్‌ని పోలి ఉండేది. సుమన్ పాడిన చాలా పాటలు 'లత' పాడారనుకునేవారట. అసలే సిగ్గరి, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. దీంతో వేదికలపై పాడటానికి ఒప్పుకొనేవారు కాదు. దూరదర్శన్‌లో పాడే అవకాశాన్ని మాత్రం



అంగీకరిచారు. అప్పుడేమో పాడే వారి పేర్లు రీత్యా 'రఫీ'తో లతా మంగేష్కర్ పాడకపోవడం.. ఆవిడ డేట్లు అందుబాటులో లేకపోయినా, రూ.100 పారి తోషికం ఇచ్చుకోలేకపోయినా నిర్మాతలు సుమన్‌ను ఆశ్రయించే వారట. అలా సుమన్‌కి 'పేదోళ్ల లత'గా పేరొచ్చింది. హిందీ, మరాఠీ, అసోమీ, గుజరాతీ, కన్నడ, ఒడియా, బెంగాలీ, రాజస్థానీ, భోజ్‌పురి భాషల్లో 750కిపైగా పాటలు పాడారీ విడ. భారతీయ సంస్కృతిని పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఎన్నో విదేశీ ప్రదర్శనలిచ్చారు. 20 ఏళ్లపాటు సినీ సంగీత ప్రియుల్ని ఓలలాడించిన సుమన్ ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. తాజాగా 'పద్మభూషణ్' వరించింది.

**అందమైన మనసు.....** నటి, మోడల్‌గానే కాదు.. సేవాపరంగానూ **రవీనా టాండన్‌**కు గుర్తింపు ఎక్కువే! పుట్టింది ముంబయి డిగ్రీ చదువుతుండగా మనసు మోడలింగ్ వైపునకు మళ్లింది. ఓ రోజు షూట్‌లో హీరో యిన్‌గా ప్రయత్నించమన్న సలహా వచ్చింది. అలా 1991 లో 'పత్తర్ కే ఫూల్' ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. అపై తెలుగు, తమిళ, కన్నడ, బెంగాలీ పరిశ్రమల్లోనూ రాణించారు.



2001లో జాతీయ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి. పెళ్లయ్యాక సినిమాలకు దూరమైన 48 ఏళ్ల రవీనా.. కొన్నాళ్లయ్యాక టివి కార్యక్రమాలతోపాటు సినిమా, ఓటిటి వేదికల్లోనూ అడుగుపెట్టి అక్కడా నిరూపించుకున్నారు. ఆ ప్రతిభకు గుర్తింపుగానే ఈ ఏడాది 'పద్మశ్రీ' దక్కింది. రూపేకాదు రవీనా మనసూ అందమైనదే అంటారు తెలిసినవాళ్లు. సాయానికి ఎప్పుడూ ముందుండే ఆమె 21 ఏళ్ల వయసులో అగ్రతారగా రాణిస్తున్నప్పుడే ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకున్నారు. బాంబే వెల్వెట్ సినిమాకు ఉచితంగా పనిచేశారు. పర్యావరణ పరిరక్షణతోపాటు పెటాతో కలిసి అందం, ఆభరణాల కోసం జంతువధకు వ్యతిరేకంగా పోరాడారు. మహిళా సాధికారత, బాలికా విద్య కోసం కృషి చేసి, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి పురస్కారాన్నీ పొందారు. తాజాగా జి 20లో మహిళా సాధికారత విభాగం డబ్ల్యూ 20కి భారత ప్రతినిధి అయిన తొలి బాలీవుడ్ నటిగానూ నిలిచారు.

**కుట్టుతో జీవితంపై పట్టు ...** కుట్టుతో ఉందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్పతనం **ప్రీతికనా గోస్వామిది.** కోల్‌కతాలోని 24 పరగణాల జిల్లాకు చెందిన ప్రీతి జీవితం తండ్రి మరణంతో అనూహ్యంగా మలుపు తిరిగింది దిక్కుతోచని పరిస్థితుల్లో స్నేహితురాలి



సాయం అడుగుదామని వెళ్లిన ఆమెకి.. వాళ్లింట్లో సగం కుట్టి వదిలేసిన కాంతా డిజైన్ చీర కనిపించింది. దాన్ని క్షణాల్లో పూర్తిచేసిన ఆమె నైపుణ్యాన్ని స్నేహితురాలు గుర్తించి, కోల్‌కతాలో చీరలపై కుట్టే పనికి సిఫారసు చేసింది. కానీ అక్కడ ఇంటికి చీర ఇవ్వాలంటే రూ.50 డిపాజిట్ చేయాలి. తన దగ్గర అంత లేవు. 'సరే ఇక్కడే కుట్టి వెళ్లిపో' అంది యజమాని. అలా కుడుతున్నప్పుడు ఆమె వేగం, పనితనం చూసిన యజమాని ఇంటికే చీరలు ఇవ్వడం మొదలుపెట్టింది. 15 ఏళ్లపాటు కుడుతూనే ఉన్న ప్రీతి పనితనాన్ని గుర్తించిన క్రాఫ్ట్ కౌన్సిల్ ఆమెని వర్క్‌షాప్ పెట్టి తోటి ఆడవాళ్లకు ఆ కళని పంచాల్సిందిగా కోరింది. అలా కోల్‌కతాలో కొన్ని వేలమందికి ఈ కళని నేర్పిన ఆమె మాజీ రాష్ట్రపతి కలాం చేతుల మీదుగా అవార్డుని అందుకున్నారు. తాజాగా పద్మశ్రీ వరించింది. ఆమె ఇద్దరు కూతుళ్లలో ఒకరైన మహువాలాహిరి నిఫ్ట్‌లో చేరి డిజైనర్‌గా పేరు తెచ్చుకోవడంతోపాటు తల్లి కళనీ, లక్ష్యాన్ని అందరికీ చేరువ చేస్తున్నారు.

**పెళ్లైనా చదవాపలేదు......** బెంగళూరులో పుట్టిపెరిగిన **డా.సుజాత రామదొరై** బీజగణిత సంఖ్యా సిద్ధాంత కర్త. ఈ మ్యాథ్స్ ప్రొఫెసర్ ప్రస్తుతం కెనడాలోని బ్రిటిష్ కొలంబియా



విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. అంతకు ముందు తాను పరిశోధన సాగించిన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లోనే చాలా ఏళ్లపాటు ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించారు. సుజాతకి మొదట్లో లెక్కలంటే మహా భయమట.కానీ, అప్పటి ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతో పాటూ, 'ది కమర్షియల్ సక్సెస్ ఆఫ్ జాన్ నాషెస్ లైఫ్‌హిస్టరీ' అనే పుస్తకం ఆ అభిప్రాయాన్ని మార్చేశాయట. అందుకే, మొదట ఇంజినీరింగ్ చదవాలనుకున్న ఆమె. తర్వాత బిఎస్సీ మ్యాథ్స్‌లో చేరారు. అయితే డిగ్రీ పూర్తవ్వకుండానే పెళ్లయినా.. చదువాప లేదు. ఆపై దూరవిద్యలో ఎంఎస్సీ కూడా పూర్తి చేశారు. భర్త కూడా గణిత శాస్త్రవేత్తే. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేసి .. అక్కడే ఉద్యోగంలో చేరారు. 2007 నుంచి 2009 వరకూ నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో సభ్యురాలిగా వ్యవహరించారు. ప్రస్తుతం భారత ప్రధానికి సైంటిఫిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యురాలిగానూ, నేషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మెంబర్‌గానూ ఉన్నారు.

**అక్షరం ముక్క రాదు..** అయినా సరే అభివృద్ధిలో వెనకబడిన తమ జాతి పురోగతి చూడాలనుకున్నారామె. **హీరాబాయి లోబీది** జునాగఢ్‌కి దగ్గర్లోని జాంబూరు. ఇక్కడ సిద్ధి తేగ ప్రజలు ఉంటారు. ఒకప్పుడు వీరంతా గిర్ సాసన్ అడవుల్లో ఉడేవారు. ఐదువందల ఏళ్లక్రితం అప్పటి పాలకులు బయటకు రప్పించి స్థలాలు ఇచ్చారు. అక్కడ ఊరైతే ఏర్పడింది కానీ, ఆ తెగ ప్రజల జీవితాల్లో ఏ మార్పులేదు. పద్నాలుగేళ్ల వయసులో అత్తారింటికి వచ్చిన హీరాబాయి అక్కడి పరిస్థితుల్ని చూసి ఆలోచనలో పడ్డారు.



ప్రభుత్వం అందిస్తోన్న పథకాలూ, వివిధ కార్యక్రమాలను స్థానికంగా అమలు చేయాలనుకు న్నారు. ఇంటింటా తిరిగి పిల్లల్ని బడికి పంపమని అడిగారు. మొదట ససేమిరా అనడంతో, ముందు మహిళల్లో మార్పు తేవాలనుకున్నారు. తమ పొలంలో సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేసి వారికి ఉపాధినివ్వడం ప్రారంభించారు. మార్పు మొదలయ్యింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ ధైర్యమే హీరాబాయిని సర్పంచిన ఇచేసింది. ఇప్పుడు అక్కడి యువత ఆర్మీ, నేవీతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి.

**గాయనిగా చేరి...** గాయనిగా అడుగుపెట్టి.. ప్రముఖ సంగీతనాటక బృందానికి సారథ్యం వహించే స్థాయిని అందుకొన్నారీమె. అర్ధ శతాబ్దానికిపైగా ఆ బాధ్యతలు చేపట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకు న్నారు. మహారాష్ట్రకు చెందిన **కూమీవాడియా** లండన్ ట్రినిటీ కాలేజీలో రెండు డిప్లొమాలు చేసిన పియానిస్ట్ ముంబయిలో డాక్టర్ విక్టర్ పరంజ్యోతి స్థాపించిన 'మ్యూజిక్ ఆఫ్ పరంజ్యోతి అకాడమీ కోరస్'లో తొలుత గాయనిగా చేరారు. ఈ బృందం చేసే ప్రదర్శనలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉండేవారు. ఆరవ పోప్‌పాల్, దలైలామా, పండిట్ రవిశంకర్, మాజీ రాష్ట్రపతి



ప్రతిభాపాటిల్‌వంటి వారెందరో వీరి గానానికి ముగ్ధులైనవారే. జపాన్, అమెరికా వంటి విదేశీ వేదికలపైనా ఈ బృందం కచేరీలు నిర్వహించింది. 1967లో పరంజ్యోతి మరణంతో కూమీ వాడియా ఆ సంస్థ బాధ్యతలు తీసుకున్నారు. 'గాయనిగా అడుగుపెట్టి, అదే బృందాన్ని నడిపించడం ఛాలెంజ్‌గా మారింది. ఆ తర్వాత ప్రయోగాలెన్నో చేశా. వాయిద్యాల్లేకుండా గాత్రంతోనే శ్రోతలను మెప్పించే 'కాపెల్లా' వంటి వాటిని 22 భాషల్లో అనువదించాం. శతాబ్దాలనాటి సంగీతాన్ని కంపోజ్ చేయించి రిహార్సల్స్ చేయించేదాన్ని. 50 ఏళ్ల సంగీత ప్రయాణం తృప్తిగా ఉంది' అంటున్నారు 84 ఏళ్ల కూమీవాడియా.

**చేనేతతో.. భగవద్గీత....** చేనేత అద్భుతమైన తన కళా కౌశలాన్ని ప్రదర్శించి పద్మ అవార్డుకి ఎంపికయ్యారు అసోమ్‌కి చెందిన **హేమప్రభా చుటియా.** డిబ్రూగఢ్ జిల్లాలోని మోరాన్ దగ్గరున్న అభయపురి ఆమె స్వస్థలం. పదకొండేళ్ల వయసులోనే నేత కళని నేర్చుకున్నా. భర్త, ఇద్దరు కొడుకుల ప్రోత్సాహంతో ఆ నేతలో ప్రయోగాలు చేయడం మొదలు పెట్టారు. 2014లో 80 అడుగుల ముగ సిల్క్ వస్త్రంపై అసోమీ సాహిత్యమైన శంకరదేవుని గుణ మాలని నేశారామె. అత్యంత క్లిష్టమైన ఈ నేతపనికి ఆమెకి తొమ్మిది నెలల సమయం పట్టింది. ఆ తర్వాత 15వ శతాబ్దానికి చెందిన నామ్ ఘోష సాహిత్యాన్ని వస్త్రంపై



నేశారు. ఈ ప్రయోగాల తర్వాత ఆమెలోని కళానైపుణ్యం గురించి దేశం మొత్తానికి తెలిసింది. అవార్డులు వెల్లువెత్తాయి. ఒక రోజు గుణమాలని వస్త్రంపై నేయాలని బలంగా అనుకున్నా. అది చాలా క్లిష్టమైన పనని తెలిసినా వెనక్కి తగ్గలేదు అనే హేమప్రభ 2016 తర్వాత భగవద్గీతలోని శ్లోకాలని సంస్కృతంలోనూ, ఆ తర్వాత ఇంగ్లీష్‌లోకి అనువదించి వాటిని కూడా 200 అడుగుల వస్త్రంపై నేశారు. 'నేను కోరేది ఒక్కటే. వీటిని మ్యూజియమ్‌లో పెట్టి తర్వాత తరాలకు నేత గొప్పతనం చెబితే చాలు అంటారీ పద్మశ్రీ గ్రహీత.



## పిల్లలకోసం ఫన్నీ ఫుడ్ ఆర్ట్

పిల్లల పలు రంగుల్లో ఆకరణీ మంగా ఉన్న ఫుడ్ని ఎక్కువగా ఇష్టపడ తారు. వారికి నచ్చిన ఫుడ్ అయితే రోజంతా అదే ఫుడ్ లాగించేస్తారు. దాంత వారికి హెల్తీఫుడ్ అందడం లేదని తల్లులు వాపోతుంటారు ఈ సమస్యకు ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు తల్లులు పరిష్కారం చూపుతున్నారు.

**కార్టూన్ బొమ్మలుగా...**
మలేషియాకు చెందిన ఫుడ్ ఆర్టిస్ట్ సమంతా లీ ఫుడ్‌ను డిస్నీ క్యారెక్టర్ల రూపంలో అమర్చి తన ఇద్దరు పిల్లలకు అందిస్తున్నారు. ఆమె ఫుడ్ ఆర్ట్‌ను సోషల్ మీడియాలో ఎంతోమంది అనుసరిస్తున్నారు. జపాన్‌కు చెందిన ఫుడ్ ఆర్ట్



బ్లాగర్ ఇటోని మమా ఫుడ్‌ను కార్టూన్ బొమ్మలు, జంతువుల బొమ్మలుగా అలకరిస్తున్నారు. గుడ్లు తిన మంటే మారాం చేసే పిలకు ఫ్రై చేసిన గుడ్లను సలాడ్స్, అన్నం, పండ్ల ముక్కల మీద వేసి అందించాలని తల్లులకు సూచిస్తున్నారు. జాకబ్‌ఫుడ్ డెయిరీలో పనిచేసే లలేహ మమ్మాదీతన కుమారుడికి ఫన్నీ ఫుడ్ ఆర్ట్ ద్వారా ఆరోగ్యకరమైన ఫుడ్ అలవాటు చేశారు. ఆమె ఇన్‌స్టా పేజీ కామిక్ బుక్‌నుతలపిస్తుంది.

## చెలి చిట్కా

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసపి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి.





## ఆకట్టుకునే అందం కోసం..

**మహిళలు ముఖ సౌందర్యానికి** ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే కొందరు స్త్రీలు బ్లాక్ హెడ్స్‌తో మొటిమల కారణంగా ఏర్పడిన మచ్చలతో తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. నిత్యం వాటిని తొలగించుకునే ప్రయత్నం చేస్తూనే ఉంటారు. బ్యూటీ పార్లర్స్ చుట్టూ తిరుగుతుంటారు. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీమ్స్, లోషన్స్ వాడుతూ నానా హైరానా పడుతుంటారు. అలాంటి వారి కోసమే ఈ ఫేస్ క్లీనర్. ఇది ఇంట్లో ఉంటే ఎప్పుడు కావలిస్తే అప్పుడు ముఖాన్ని నీట్‌గా, క్లీన్‌గా,చూడముచ్చటగా సిద్ధం చేసుకోవచ్చు. దీన్ని ఉపయోగించిన తర్వాత ఫేస్‌లో కొత్త కళ కనిపిస్తుంది. అదెలా ఉంటే గాడ్జెట్‌తో పాటు నాలుగు రకాల ప్రోబ్స్ లభిస్తాయి. ఒక్కదానికి ఒక్కో సైజ్ హోల్ ఉంటుంది. వీటిని గాడ్జెట్‌కి అమర్చుకుని ఫేస్ క్లీన్ చేసుకోవచ్చు. మొదటిది బిగ్ రౌండ్ ప్రోబ్ (పెద్ద రంధ్రం ఉంటుంది). దీన్ని ఉపయోగించి ముఖం మీద బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకోవంతోపాటు మొండి మచ్చలు తొలగించుకోవచ్చు. రెండవది స్మాల్ రౌండ్ ప్రోబ్ (చిన్న రంధం ఉంటుంది). దీన్ని ముక్కు భాగంలో ఉపయోగించి బ్లాక్‌హెడ్స్‌ని తొలగించి క్లీనప్ చేసుకోవచ్చు. మూడవది ఓవెల్ ప్రోబ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజు వెనేట్ ప్రోబ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజువెనెట్ ప్రోబ్. దీన్ని ఉపయోగించి ముఖంలో కాంతిని నింపడంతో పాటు మృతకణాలను తొలగించుకోవచ్చు. ఈ అటాచ్‌మెంట్స్‌ని మార్చు కోవడంతో పాటుగా మోడ్స్‌ని కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ అనే ఆప్షన్స్ ద్వారా మోడ్స్‌ని ఛేంజ్ చేసుకోవచ్చు. ఆ ఆప్షన్స్ కిందే పవర్ బటన్ ఉంటుంది. ఇది 2019లో వచ్చిన అత్యాధునిక వెర్షన్. దీని ధర సుమారు రూ.2,300.

## సెల్ఫీతో ఆరోగ్య లోపం..

వెన్నునొప్పి, స్పాండిలైటిస్, ఒత్తిడి, డిప్రెషన్ ఇలా ఆధునిక జీవనశైలి వెంటబెట్టుకుని వచ్చిన వ్యాధులకు కొదువ లేదు. కొత్తగా ఇప్పుడు స్మార్ట్ ఫోన్ పుణ్యమా అని వచ్చిన మరో వ్యాధి పేరే సెల్ఫీరిస్ట్. చాలాసేపు కదపకుండా చేతిని అలాగే పెట్టి ఎక్కువగా సెల్ఫీలు తీసుకునేవాళ్లలో కలి పిస్తోన్న సరికొత్త వ్యాధి ఇది అని ఐరిష్ వైద్యబృందం గుర్తించింది. దీనివల్ల మణికట్టు దగ్గర గుచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. దాన్ని పెద్దగా పట్టించు కోకుండా సెల్ఫీలను తీసు కోవడం అలాగే కొనసాగిస్తే అది మరింత తీవ్రరం అవుతుందనీ, భవిష్యత్తులో కనీసం చిన్న బరువును కూడా పట్టుకోలేని పరిస్థితి ఎదురవు తుంద నీ సదరు పరిశోధనలు హెచ్చరిస్తున్నారు.

## ఆఫీసులో జాగ్రత్తగా మాట్లాడాలి..

సహోద్యోగులతో కలిసిమెలసి స్నేహపూరిత వాతావరణంలో పనిచేయడం చాలా బాగుంటుంది. రోజులో మనం ఎక్కువ గంటలు గడిపేది కూడా అక్కడే కాబట్టి.. ఈ విషయాలు మీరు తెలుసుకుంటే టీంతో ఎంటువంటి సమస్యలూ లేకుండా ముందుకు దూసుకుపోతారు..

పనిలో పొరబాట్లు జరగడం సహజం. అంతమాత్రాన తప్పంతా సహోద్యోగిపైకి నెట్టి 'నేను ముందే చెప్పాను. నువ్వే వినలేదు' అంటూ కఠినంగా మాట్లాడొద్దు. అనే ముందు ఒక్కసారి పరిస్థితులని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. చెప్పాల్సిన విషయాన్ని కాస్త అనునయంగా చెప్పడానికి ప్రయత్నించండి. కఠినమైన మాటల వల్ల.. మీ స్నేహం చిక్కుల్లో పడుతుంది.

'నీకిది తెలుసా' .. నువ్విది విన్నావా.. అంటూ సహోద్యోగుల గురించి ఏవేవో గాసిప్స్ చెబుతుంటారు. మీతో ఎవరైనా అలాంటివి చెప్పడానికి ప్రయత్నిస్తే వద్దని



వారించండి. మీరు కూడా మీకు తెలియని విషయాలని మరొకరితో ఇంతింతలు చేసి చెప్పె పనిచేయొద్దు. చాలామంది 'నన్ను నమ్ము నిజమే చెబుతున్నా'.. అంటూ మాట్లాడే ప్రతిమాట ముందు ఈ మాటలు జోడిస్తారు. మీరు చెప్పేది నిమైన ప్పుడు దాన్ని పదేపదే నిజమని ఒప్పించడానికి ప్రయత్నించాల్సి అవసరం లేదు. 'అప్పిస్తావా.. జీతం రాగానే ఇచ్చేస్తాను'అంటూ కొందరు తరచూ సహోద్యోగులను ఇబ్బంది పెడుతుం టారు. పనిచేసే చోట మీరెంత మంచి స్నేహితులైనా సరే కొలీగ్స్ దగ్గర అప్పు తీసుకోవడాన్ని అలవాటుగా మార్చుకోవచ్చు ఇలాంటి ఆర్థిక వ్యవహారాల వల్ల స్నేహాలు త్వరగా చీలిపోతాయి.

## దేవుడిపై ఆధారపడడం నేర్చుకోవాలి

అంతర్వాణి

'నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతమువరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును' (ద్వితీయోపదేశకాండము 11:12).



దేవుడి కన్నులు సంవత్సరం ఆరంభం నుంచి, చివరి దినం వరకు ఉంటుంది. తద్వారానే మనం ఊపిరి పీల్చుకోగల్గుతున్నాం. మనం జీవించే దినాలన్ని దేవుడి కృపాక్షేమాలే మన వెంట వస్తుంటాయి. చంటిబిడ్డ ప్రతివిషయం లోను తన తల్లిదండ్రులపై ఆధారపడి జీవించినట్లు మనం కూడా దేవుడిపై ఆధారపడి, ఆయనను హత్తుకుని జీవించాలి అనేది దేవుడి చిత్తం. కాని చాలా మంది మాత్రం ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా దేవుడి సాయం తమకు ఏర్పడినప్పుడు మాత్రమే ఆయన చెంతకు వస్తుంటారు. ఏ కష్టాలు, సమస్యలు లేకపోతే లోకంతో పెనవేసుకుని, అసలు మనకు లోకస్తులకు ఏమాత్రం తేడాలేనివిధంగా మన జీవనవిధానం ఉంటుంది. దేవుడు నిత్యం మనతో సహవాసం కలిగి ఉండాలని ఆశిస్తాడు. అందుకే ఆయన పరలోకాన్ని విడిచిపెట్టి మనకోసం ఈలోకానికి వచ్చి, మరణించాడు. ఆయనతో పాటు సదాకాలం ఉండాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను బలిగా ఇచ్చాడు. నూతన సంవత్సరంలోకి ప్రవేశించి, 29వ తేదీకి చేరుకున్న మనం ఈ సంవత్సరమంతా ఆయన కృపను, సాయాన్ని కోరడం మాత్రమే కాదు, దేవుడిపై ఆధారపడి జీవించాలి. ప్రార్థనలో, బైబిల్ చదవడంలో, అన్నింట్లో మనం బలమైనవారిగా ఉండాలని తండ్రి కోరిక. ఎందుకంటే ఆయన 'ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి' (యెషయా 9:6). బలవంతుడైన దేవుడు తన పిల్లలు కూడా బలవంతులుగా ఉండాలని ఆశిస్తున్నాడు. కాబట్టి మనం ఎంత సంపాదించాం, మన పిల్లల్ని ఎంతగా చదివించాం, ఎంతగొప్ప పేరు పొందాం అనే భౌతికపరమైన వాటిపై కాకుండా, దేవుడిలో ఎంత బలవంతంగా జీవిస్తున్నామో ఆత్మపరిశీలన చేసుకుని, కనీసం ఈ సంవత్సరమైన ఆయనయందు బలవంతులమై జీవిద్దాం. అదే గొప్ప ధన్యత. ఈలోకంలో మనం ఏమి సంపాదించినా అవన్నీ ఒకరోజు విడిచిపెట్టాల్సిందే. కానీ దేవుడిలో జీవిస్తే మాత్రం మనం చెప్పలేనని ఆత్మసంబంధమైన దీవెనలతోపాటు ఆలోకంలో జీవించేందుకు కావాల్సిన వాటినన్నింటిని దేవుడే సమకూరుస్తాడు.

-పి.వాణిపుష్ప

## బూట్లతో వెచ్చ..వెచ్చగా..

ఈ సీజన్‌లో పిల్లలకు ఉలెన్, లెదర్, ప్లాస్టిక్‌తో చేసిన బూట్లు సౌకర్యాన్నిస్తాయి. ఇప్పుడు పిల్లల కోసం ప్రత్యేక బూట్లను తయారు చేస్తూ, మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. మరి మీ చిన్నారులకు చలిని తట్టుకునే బూట్లను ఎంపిక చేసుకోండి.













# రెండో టి20లో అమీతుమీకి టీమిండియా సిద్ధం



**న్యూఢిల్లీ, జనవరి 28:** న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన టీమిండియా టి20 సిరీస్‌లో తలవాల్చింది. రాంచీ వేదికగా జరిగిన తొలి టి20లో కివీస్‌చేతిలో 21పరుగుల తేడాతో భారత్ ఓడింది. దాంతో సిరీస్‌లో నిలవాలంటే రెండో టి20లో భారత్ తప్పక నెగ్గాలి.

## లక్నో వేదికగా కివీస్‌తో రెండో మ్యాచ్

లక్నోవేదికగాజరిగే ఈ మ్యాచ్‌లోభారత్‌నెగ్గితే సిరీస్ విజేత మూడో టి20లో తేలుతుంది. అలాకాకుండా రెండో టి20లోనూ భారత్ ఓడితేమాత్రం మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కివీస్‌వశం అవుతుంది. ఈక్రమంలో ఇరుజట్లమధ్య హోరా హోరీ తప్పదు. ఈ మ్యాచ్ రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతున్నది. ఈమ్యాచ్‌లో భారత్ ఒకమార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గత కొంతకాలంగా విఫలం అవుతున్న దీపక్ హుడాను పక్కనపెట్టి ఆతడిస్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే రెండో టి20లో పృథ్వీషా ఆడేది పాక్క. రంజీట్రోఫీలో పరుగుల ర్యాలీ తీసిన పృథ్వీషా అంతర్జాతీయ వేదికపై తనను తాను నిరూపించుకునేందుకు సిద్ధం అయ్యాడు. తొలి టి20లో పేలవ ప్రదర్శనచేసిన ఆర్షదీప్‌సింగ్‌తోపాటు ఉమ్రాన్‌మాలిక్‌లకు ఇదే చివరి అవకాశం. వీరు మరోసారి విఫలం అయితే మాత్రం జట్టునుంచి తప్పించేస్తారు. ఇక తొలి టి20లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన ప్లేయర్లు రాణించలేదు. ఓపెనర్లు గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు రాహుల్‌త్రిపాఠి తొలతి టి20లో విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ 47 పరుగులుచేసినా స్వేచ్ఛగా చేయలేక పోయాడు.

ఇక హార్ధిక్ కూడా నిరాశపరిచాడు. వీటినిభారత్ సరిదిద్దుకోవాల్సి ఉంది. రెండో టి20కి తుదిజట్టు హార్ధిక్ పాండ్యా, పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్ కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, శివమ్‌మావి, ఉమ్రాన్‌మాలిక్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.

# వచ్చే నెలలో మహిళల ఐపిఎల్ వేలం



**న్యూఢిల్లీ:** దేశంలో మహిళల ఐపిఎల్ క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తెస్తోంది బిసిసిఐ. ఈఏడాదినుంచి మహిళల ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ సిద్ధం అయింది. దీనికి వుమన్ ప్రీమియర్‌లీగ్ అనికూడా పేరు పెట్టింది. ఐదుజట్లు ఈ లీగ్‌లోఉంటాయి. ఇందుకు సంబంధించిన ఐదు టీమ్స్ కూడా బిసిసిఐ ప్రకటించింది. అహ్మదాబాద్; ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నోజట్లు మహిళల ఐపిఎల్‌లో పాల్గొంటు న్నాయి. జట్లను ప్రకటించ డంతో ఇపుడు ప్లేయర్ల వేలంపై బిసిసిఐ ఫోకస్‌పెట్టింది. ఫిబ్రవరి పది లేదా 11 తేదీల్లో వేలంవేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు జట్లకు కూడా రూ.12 కోట్ల పర్సు మనీ ఉంటుంది. అంటే వేలంలో ప్రతిజట్టుకూడా 12 కోట్లను మాత్రమే ఉపయోగించాలి. పురుషుల వేలంతోపోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక ప్రతిజట్టుకూడా వేలంలో 15మందికి తగ్గకుండా 18 మందికి మించకుండాప్లేయర్లను కొనుగోలు చేయాలి. వారికోసం 12కోట్లవరకూ ఖర్చుచేయవచ్చు. క్యాప్డ్ ప్లేయర్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించారు. 50 లక్షలు, 40 లక్షలు, 30 లక్షలు కనీస ధరనిర్ణయించారు. ఇక అన్ క్యాప్డ్ జాబితాను రెండుబేస్ ప్రైజ్‌లుగా విభజించారు. రూ.20, రూ.10లక్షలుగా ఉండే ఛాన్స్ ఉంది. తొలి ఎడిషన్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని వినిపిస్తోంది. గ్రూప్‌దశలో ఒకజట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడాలి. అనంతరం లీగ్‌టాపర్‌నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2,3 స్థానాల్లోనిలిచిన జట్లు క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడతారు. క్వాలిఫయర్‌లోనెగ్గిన మ్యాచ్ ఫైనల్‌లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది. వేలం పూర్తయ్యాక బిసిసిఐ వుమన్‌ప్రీమియర్లఈగ్‌కు సంబంధించి షెడ్యూలునుప్రకటిస్తారు. ఇటీవలే ముగిసిన బిడ్లలో ఐదు ఫ్రాంఛైజీలు బిసిసిఐకి రూ.4669.99 కోట్ల ఆదాయంఇచ్చాయి. అహ్మదా బాద్ జట్టును 1289కోట్లకు ఆదానిస్పోర్ట్స్‌లైన్, ముంబయి జట్టును రిలయన్స్‌కు చెందిన ఇండియావిన్‌స్పోర్ట్స్ 912.99 కోట్లు, బెంగలూరును 901 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ఢిల్లీజట్టును 810కోట్లకు జెఎస్‌డబ్ల్యు, జిఎంఆర్ సంస్థ, లక్నోజట్టును 757 కోట్లకు క్యాప్రిగ్లోబల్ హోల్డింగ్స్ సొంతంచేసుకున్నాయి.



# ఉమ్రాన్‌ను రెండో మ్యాచ్‌లో తప్పించండి

## మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింత సూచన

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన తొలి టి20లో భారత జట్టు ఓటమి పాలయింది. ఈక్రమంలో రెండోమ్యాచ్‌లోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు టి20ల సిరీస్‌లో పోటీలో ఉండాలంటే ఈమ్యాచ్‌లోభారత్ గెలవాల్సిందే. ఈ క్రమంలోనే మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింతసలహా ఇచ్చాడు. వచ్చే మ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌ను జట్టులోనుంచి తీసేయాలనిసూచించాడు. ఆతనిస్థానంలో మరో బ్యాటర్‌ను తీసుకోవాలనిచెప్పాడు. తొలిమ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌కు బౌలింగ్‌చేసే అవకాశ ంఎక్కువరాలేదు. కెప్టెన్ పాండ్యాకేవలం ఒక్క ఓవర్‌మాత్రమే ఉమ్రాన్‌చేత వేయించాడు. ఆతడు ఆ ఓవర్‌లో 16 పరుగులు ఇవ్వడంతో మళ్లీ బౌలింగ్ చేయించలేదు. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లోరాణించారు. ముఖ్యంగా వాసింగ్టన్‌సుందర్ రెండు కీలక వికెట్లు తీయడంతోపాటు అర్ధసెంచరీకూడాచేసాడు. కానీ టీమిండియాకు ఓటమి మాత్రం తప్పలేదు. అయితే తమది చాలా యంగ్‌టీమ్ అని ఇలాంటివైఫల్యాలు తప్పవని హార్ధిక్ చెపుతూ వీటినుంచి విలువైన పాఠాలు నేర్చుకుంటామన్నాడు. ఈమ్యాచ్‌లో మిగిలిన ప్లేయర్లుకూడాపెద్దగాఅనించలేదు. అర్షదీప్‌సింగ్ ఏకంగా 51పరుగులు ఇచ్చేసాడు. అయినాసరే జాఫర్‌మాత్రం ఉమ్రాన్ బౌలింగ్‌లో వేరియేషన్‌లేదన్నాడు. వేసిన తొల ఇఓవర్‌లో కటర్ డెలివరీలు వేయాలని, కానీ ఉమ్రాన్ అలాచేయలేదన్నాడు. రెండోమ్యాచ్‌లో ఆతడిని తీసేయాలనిసూచించాడు.




## ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్

# టైటిల్ విజేత సబలెంకా

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 మహిళల సింగిల్స్ టైటిల్‌ను బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నంబర్‌రెండో ర్యాంకర్ అరినా సబలెంకా సొంతంచేసుకుంది. శనివారంజరిగిన ఫైనల్‌లో సబలెంకా 4:6, 6:3, 6:4 తేడాతో రిబాకినాను ఓడించింది. తొలిసారి ఆసీస్ ఓపెన్ ఫైనల్‌చేరిన సబలెంకా కెరీర్‌లో ఇదే తొలతిగ్రాండ్‌స్లామ్‌టైటిల్. రెండు గంటల 28 నిమిషాలపాటుజరిగిన ఈమ్యాచ్‌లోమూడు సెట్‌లు జరిగాయి. తొలిసెట్‌ను 4:6తేడాతో కోల్పోయిన సబలెంక తర్వాత పుంజుకుని జయభేరి మోగించింది. రెండోసెట్‌లో సబలెంకా బలమైన సర్వీస్‌షాట్లతోపాటు ఫోర్ హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతోప్రత్యర్ధిని ఉక్కిరిబిక్కిరిచేసింది. 6:3 తేడాతో రెండోసెట్‌ను గెలుచుకున్న సబలెంక కీలకమైన మూడోసెట్‌లోనూ రిబికానాను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఆరంభంనుంచి ఆధిపత్యం చెలాయిస్తూ 6:4 తోసెట్‌సొంతంచేసుకుని విజేతగా నిలిచింది. కెరీర్‌లో తొలిగ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక సంతోషాన్ని తట్టుకోలేకపోయింది. టెన్నిస్‌కోర్టులోనే పడుకుని వినూత్నరీతిలో సంబరాలు చేసుకోడంతో పాటు భావోద్వేగానికి లోనయింది. తనకోచింగ్‌సిబ్బంది కుటుంబసభ్యులు కూడా సబలెంక సంబరాల్లో పాలుపంచుకున్నారు. సబలెంక తనివితీరా ఏడ్చి తర్వాత ప్రత్యర్థిని కౌగలించుకుంది.

# బిజీ షెడ్యూళ్లపై పునరాలోచన చేయాలి



## దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబి డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా లీగ్‌లు రావడంతో ఆటగాళ్లు ఫార్మాట్లను ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబిడివిలియర్స్ పేర్కొన్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ కేవం వన్డేలకు వీడ్కోలుపలకడంపై ఎదురైనప్రశ్నకు డివిలియర్స్ స్పందించాడు. మంచి ఫామ్‌లో ఉన్న బెన్ స్టోక్స్ అలా వన్డేఫార్మాట్ వదిలేయడానికి కూడా క్రికెట్ షెడ్యూలింగ్ కారణమన్నాడు. విపరీతమైన బిజి షెడ్యూల్‌తో ఆటగాళ్లు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందిపడతారని అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే సమస్య ఉందని అన్నాడు. అయితేక్రికెటర్లను తమ జాతీయ జట్టుతరపున అన్ని ఫార్మాట్లలో ఆడేలా స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత ఆయా క్రికెట్‌బోర్డులపై ఉంటుందని, అందుకే తొలుత ఆటగాళ్లతో మాట్లాడాలని, ఏంసాధించాలనుకుంటున్నారు, ఏఫార్మాట్‌కు సరిపోతారు అనే అంశాలపై ముందు అవగాహన తెచ్చుకోవాలన్నాడు. మొదట దేశంకోసం ప్రాధాన్యం ఇవ్వాలని తర్వాత లీగుల్లో ఆడటంపై ఏమాత్రం అభ్యంతరం ఉండదని అయితే దీనికోసం బోర్డు ఆటగాళ్లు పరస్పరం చర్చించాలని సూచించాడు. విదేశాల్లో జరిగే లీగుల్లో ఆడితే వచ్చే అనుభవం మెగా టోర్నీల్లోసాయపడుతుందని, మనం ఏం చేయగలమనేదానిపై దృష్టిపెట్టాలని, సదరు ప్లేయర్ ఓఫార్మాట్‌లో ఆడేందుకు ఇబ్బందిపడుతుంటే స్ఫూర్తినింపాలని, అలాగేకొనసాగితే ఆతడితో చర్చించాలని, తరచూ మాట్లాడితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకూడా ఈ విషయమై తనకు మద్దతుగా నిలిచిందని ఎబిడి వెల్లడించాడు.

# వాణిజ్యం

# కళతగ్గిన బులియన్ మార్కెట్



**న్యూఢిల్లీ, జనవరి 28:** గత రికార్డులను బ్రేక్ చేస్తూ విపరీతంగా పెరిగిన బంగారం ధరలు కాస్త శాంతించాయి. గత నాలుగు రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు నేడు కొద్దిగా క్షీణించాయి. ఆల్ టైం హైకి చేరుకున్న బంగా రం ధరలు ఎట్టకేలకు శనివారం కాస్త దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు ఇటీవల కాలంలో రెక్కలు వచ్చిన విషయం విదితమే. ఇక అంతర్జాతీయ మార్కెట్లో శనివరాం బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1928.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు స్పాట్ వెండి ధర 23.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా కాస్త అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం వెండి ధరలు దిగొచ్చిన పరిస్థితి కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.600 తగ్గి రూ.52,500గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.660 తగ్గి రూ.57,270 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బంగారం 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,420గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,270గా ఉంది. ఇకపోతే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,310గా నమోదైంది. దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు చెన్నై నగంలోనే నమోదవుతాయి. ఇటు చెన్నై మాత్రమే కాకుండా కోయంబత్తూరు మధురైలో కూడా అత్యధిక ధరలు కొనసాగుతాయి. మొత్తంగా చూస్తే గత నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు శనివారం రూ.600 తగ్గడంతో బంగారం కొనుగోలుదారులకు భారీ ఉపశమనమనే చెప్పారు.

# అదానీ రుణాలపై నో వర్రీ

**ముంబై, జనవరి 28:** అదానీ గ్రూపు షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు అంటూ అమెరికాకు చెందిన హిడెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేయడంతో స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీ షేర్లకు అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించడమే కాకుండా, హిండెన్ బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలకు వివరంగా బదులిస్తూ ఓ డాక్యుమెంట్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ పిఒని దెబ్బతీయడానికి చేసిన కుట్రగా అభివర్ణించింది. న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌నకు రుణాలిచ్చిన బ్యాంకు షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. అదానీ గ్రూప్ కంపెనీల్లోవాటాలు కలిగిన ఎల్ఐసి షేరుపైనా ఈ ప్రభావం పడింది. ఆర్‌బిఐ నిబంధనలకు లోబడే తాము అదానీగ్రూపునకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక బ్యాంకు తన నిధుల్లో ఏదైనా ఒక కార్పొరేట్ గ్రూప్‌నకు 25శాతం మించి ఇవ్వకూడదు. దేశంలోనే దిగ్గజ బ్యాంకు, ప్రభుత్వరంగ ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా స్పందిస్తూ, అదానీ గ్రూప్ ఆందోళనలు లేవు అని స్పష్టం చేసింది. ఇటీవల అదానీ గ్రూప్ ఎస్‌బిఐ నుంచి ఎలాంటి రుణాలు తీసుకోలేదన్నారు. భవిష్యత్తులో అదానీ గ్రూప్ నుంచి రుణ అభ్యర్థనలు వస్తే కనుక తగిన నిర్ణం తీసుకుంటామని ప్రకటిం చారు. అదానీ గ్రూప్ నుంచి తాజా ఆరోపణల పై కోరినట్లు ఖరా తెలిపారు. ఈ స్పందన వచ్చిన తర్వాతే సంబంధిత గ్రూప్‌నకు తాము ఇచ్చిన రుణాలపై బోర్డులో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా స్పందిస్తూ, ఆర్‌బిఐ అనుమతించిన దానికంటే, తక్కువే రుణ మొత్తాన్ని తాము అదానీ గ్రూప్‌నకు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. గత నెల వరకు అదానీ గ్రూపు రుణాలపై చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపింది. తాము ఎలాంటి ఆందోళన చెందడం లేదని, కాకపోతే పరిశీలనలో ఉంచినట్లు రెండు ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు ప్రకటించారు.



# ఎల్ఐసికి రూ.16,580 కోట్ల నష్టం



**ముంబై, జనవరి 28:** భారత స్టాక్ మార్కెట్‌ను హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక షేక్ చేసింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్రంగా నష్టపోయాయి. దీంతోపాటు అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంస్థలు, లోన్లు ఇచ్చిన బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయి. అందులో ఎల్ఐసి మొదటి స్థానంలో ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అదానీ గ్రూప్ స్టాక్‌లలో భారీ వాటాను కలిగి ఉంది. ఎల్ఐసి గత రెండు రోజుల్లో రూ.16,580 కోట్లు నష్టపోయింది. గత రెండు రోజుల్లో జరిగిన ఈ రూ.16,580 కోట్ల నష్టంలో అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.6,232 కోట్లను కోల్పోయింది. ఈ కంపెనీలో ఎల్ఐసికి 5.96 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ఎల్ఐసి 4,81,74,654 షేర్లను కలిగి ఉంది. ఈ కంపెనీలో ఎల్ఐసి దాదాపు 4.23 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర రూ.3,442 నుంచి రూ.2,768.50కి పడిపోయింది. అంటే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.673.5 నష్టపోయాయి. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు పతనంలో ఎల్ఐసి సుమారు రూ.3,245 కోట్లు కోల్పోయింది. అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసికి 19,75,26,194 షేర్లు ఉన్నాయి. అంటే 9.14 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ పోర్ట్ షేర్ ధర ఒక్కో స్థాయికి రూ.761.20 నుంచి రూ.604.50కి పడిపోయింది. రెండు సెషన్లలో ఒక్కో షేరుకు రూ.156.70 నష్ట పోయింది. ఈ రెండురోజుల్లో ఎల్ఐసి రూ.3,095 కోట్లు నష్టపోయింది. ఎల్ఐసికి అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో 4,06,76,207 షేర్లు ఉన్నాయి. అంటే 3.65 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో, అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర ఒక్కొక్కటి రూ.2,762.15 నుంచి రూ.2,014.20కి పడిపోయింది. ఈ రెండు రోజుల్లో ఒక్కో షేరుకు రూ.747.95 నష్ట పోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లలో ఎల్ఐసి నష్టం రూ.3,042 కోట్లు నష్టపోయింది. అదానీగ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసికి 2,03,09,080 షేర్లు ఉన్నాయి. అంటే 1.28శాతం వాటాను కలిగి ఉంది. అదానీ గ్రీన్ షేర్ ధర గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.430.55 తగ్గింది. ఇది గత రెండు వరుస సెషన్లలో ఎల్ఐసికి దాదాపు రూ.875 కోట్ల నష్టానికి కలిగించింది.

# ఐటి సంస్థలు మారాలి: యాక్సెంచర్

**ముంబై, జనవరి 28:** ఐటి కంపెనీలు ఉద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేస్తాయని చాలా మంది టెక్కీలు ఆరోపిస్తూనే ఉంటారు. ప్రాజెక్టులు, బూమ్ కొనసాగుతున్నప్పుడు ఎడాపెడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే కంపెనీలు వద్దనుకుంటే ఏదో ఒక నెపంతో ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ప్రతినిధి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారింది. భారత దేశంలోని ఐటి కంపెనీలు వినియోగదారులకు మాత్రమే కాకుండా ప్రతిభను సృష్టించాల్సిన అవసరం ఉందని యాక్సెంచర్ ఇన్ ఇండియా చైర్‌పర్సన్ అండ్ ఎండి రేఖా ఎం.మీనన్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రతి వ్యాపారం కేవలం ప్రతిభకు వినియోగించుకోవడం మాత్రమే కాక, వ్యక్తుల్లోని సామర్థ్యాలను అన్‌లాక్ చేయడానికి సృష్టికర్తగా అభివృద్ధి చెందాలని అన్నారు. భారత ఐటి రంగం దాదాపు 50లక్షల మది ఉద్యోగులను కలిగి ఉంది. ఈ సెక్టార్ వైట్ కాలర్ ఉద్యోగాలకు అతిపెద్ద మార్గంగా మారిందన్నారు. ప్రపంచ దేశాలకు ఐటి సేవలను ఎగుమతి చేయడంలో భారత్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఈ రంగంలో టాలెంట్ లీడర్‌గా దేశం తన స్థానాన్ని ఎలా కొనసాగించగలదని అడిగినప్పుడు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో నైపుణ్యం కంపెనీకలు ప్రాధాన్యత ఇవ్వాలని మీనన్ పేర్కొన్నారు. ఐటి రంగం ప్రస్తుతం మారుతున్న సాంకేతికతల కారణంగా ఆర్‌అండ్‌డిలో పెట్టుబడులు పెరిగాయి. 2021-2030 మధ్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ప్రధాని నరేంద్రమోడీ పిలుపును 'టేకాడే'ను సూచిస్తుందని మీనన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, డిజిటల్ టాలెంట్ భారత్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి పెట్టుబడులను కొనసాగించడం చాలా ముఖ్యమని అన్నారు.




# బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 28:** తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యుఎఫ్‌బియు శనివారం వెల్లడించింది. ఐదు రోజుల పనిదినాలు, ఎస్‌పిఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు ఆహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.



# బయోగ్యాస్ ఇంజిన్ టెక్నాలజీపై మారుతి ఫోకస్!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కార్లలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కంపెనీకి చెందిన సిఎన్‌జి, బయోగ్యాస్, ఇథనాల్ వంటి కార్బన్-న్యూట్రక్ అంతర్గత దహన ఇంజిన్‌ల కోసం ఆరు పేడను ఉపయోగించి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పరిశీలిస్తోందని ఓ నివేదిక తెలిపింది. కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు ప్రణాళికలో భాగంగా బయోగ్యాస్ ద్వారా టెక్నాలజీపై ప్రయోగాలను కంపెనీ చేపట్టనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న సిఎన్‌జి కార్లలో 70శాతం మారుతి సుజుకికి చెందినవేఉన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ సిఎన్‌జి కార్లను బయోగ్యాస్ ద్వారా నడిచేలా చేయగలిగితే విప్లవాత్మకమైన మార్పుగా నిలుస్తుందని కంపెనీ భావిస్తోంది. సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్ కార్లను తీసుకురావాలని కంపెనీని భావిస్తోంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధార పడకుండా ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధనం, బయోగ్యాస్ ప్రాజె క్టులపై మారుతి సుజుకి కృషి చేస్తోంది. పెరుగుతున్న కాలుష్యం, ఖరీదైన టెక్నాలజీ సవాళ్లను అధిగమించేందుకు బయోగ్యాస్‌ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని కంపెనీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.